

మంగళగిరిలో 5,500 డ్రోన్లతో ప్రదర్శన


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

బుధవారం 23 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 128 పేజీలు 08 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## 30 విమానాలు టార్గెట్

### - బాంబు బెదిరింపులతో ఎయిర్‌లైన్స్ అలర్ట్



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

గత కొన్నిరోజులుగా విమానాలకు బాంబు బెదిరింపులు వస్తున్నాయి. ఈ బెదిరింపులతో విమాన ప్రయాణీకులు భయాందోళనలకు గురవుతున్నారు. తాజాగా ఇండియన్ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తున్న 30 దేశీయ, అంతర్జాతీయ విమానాలకు సోమవారం రాత్రి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇండిగో, విస్తారా, ఇఎయిర్ ఇండియా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు ఆ విమానయాన సంస్థలు తెలిపాయి. సోమవారం 6ఇ 164(మంగళూరు నుండి ముంబై), 6ఇ 75, (అహ్మదాబాద్ నుండి జెడ్డా), 6ఇ 67 (హైదరాబాద్ నుండి జెడ్డా), 6ఇ 118 (లక్నో నుండి పూనె) విమానాలకు భద్రతా సంబంధిత హెచ్చరికలు అందాయని మంగళవారం ఇండిగో అధికార ప్రతినిధి తెలిపారు. విమానాలకు బెదిరింపులు వచ్చినప్పటికీ.. ఎలాంటి ప్రమాదానికి గురికాకుండా.. ప్రయాణీకులు సురక్షితంగానే దిగారని ఆయన అన్నారు. అలాగే సోమవారం సోషల్‌మీడియాలో వచ్చిన బెదిరింపులకు లోబడే పలు ఎయిర్ ఇండియా విమానాలు నడిచాయని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. భద్రతా ప్రమాణాలకు అధికారులు తక్షణమే అప్రమత్తమయ్యారు. దీనికి తగినవిధంగానే రెగ్యులేటరీ అధికారులు, భద్రతా ఏజెన్సీల మార్గదర్శకాల ప్రకారం అన్ని భద్రతా విధానాలు కట్టుబడి ఉన్నాయని ఎయిర్ ఇండియా ప్రతినిధి ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే తమ విమానాలకు భద్రతాపరమైన

- మిగతా 2లో..

## 'డ్రోన్ సమ్మిట్ -2024 ప్రారంభం



**అమరావతి-సూర్య వాస్తవం**

కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి డ్రోన్ సమ్మిట్ 2024 మంగళవారం ఉదయం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్లో ప్రారంభమైంది. డ్రోన్ సాంకేతికత, పరిశోధన, ఉత్పత్తి, శిక్షణ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం రెండురోజుల పాటు డ్రోన్ సమ్మిట్ నిర్వహించనుంది. సమ్మిట్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా 5,500 డ్రోన్లతో ప్రత్యేక షో నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. సదస్సులో ప్రభుత్వం ముసాయిదా డ్రోన్ పాలసీని వెల్లడించటంతో పాటు అవగాహనా ఒప్పందాలు చేసుకోనుంది. ఈ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నిర్వాహకులు సీఎంకు డ్రోన్లతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఎవ్వరయినా ఏపీకి రావాలంటే సరైన సధుపాయాలు లేవన్నారని, దాంతో తాము ఓపెన్ స్కై పాలసీ తీసుకువచ్చామన్నారు. 5వేల ఎకరాల భూమిని అక్వైర్ చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామన్నారు. ఆ తరువాత ఒకదాని తరువాత మరోటి ముందుకు తీసుకువెళ్లామని, షంషాబాద్ ఎయిర్ పోర్టు కోసం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీతో 32 సార్లు సమావేశం అయ్యామన్నారు. ఇప్పుడు చెపుతన్నా.. హైదారాబాద్ ఇండియాలో చాలా

- మిగతా 2లో..

### అంతర్జాతీయ సమస్యలపై

## చర్చలకు ముఖ్య వేదిక బ్రిక్స్

### - ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

ప్రపంచ అభివృద్ధి అజెండాకు సంబంధించిన కీలక సమస్యలపై చర్చలకు, సంభాషణకు బ్రిక్స్ సదస్సు ముఖ్యమైన వేదికగా నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. దేశాల మధ్య సన్నిహిత సహకారాన్ని విలువైనదిగా భారత్ భావిస్తోందని అన్నారు. రష్యాలోని కజాన్ నగరంలో నిర్వహిస్తున్న 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యేందుకు రెండు రోజుల పర్యటన కోసం బయలుదేరడానికి ముందు మంగళవారం ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచాభివృద్ధి అజెండాకు సంబంధించిన కీలకమైన సమస్యలతో పాటు బహుపాక్షికత, పర్యావరణ మార్పులు, ఆర్థిక సహకారం, సరఫరా గొలుసులను నిర్మించడం, ఇతరులతో పాటు ప్రజల మధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించడంపై చర్చించనున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. కజాన్ పర్యటనతో భారత్, రష్యాల మధ్య 'ప్రత్యేకమైన మరియు విశేష అధికారాల వ్యూహాత్మక భాగస్వామ్యం'ను బలపరుస్తుందని అన్నారు. గతేడాది కొత్త సభ్యుల చేరికతో బ్రిక్స్ విస్తరణ ప్రపంచ ప్రయోజనాలు మరియు సమానత్వం అజెండాను జోడించిందని

- మిగతా 2లో..

## దానా తుఫాను దృష్ట్యా 67 రైళ్ల రద్దు

**అమరావతి-సూర్య వాస్తవం**



ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రాంతంలో దాన తుఫాను పరిస్థితుల దృష్ట్యా అక్టోబర్ 23న 18 , అక్టోబర్ 24న 37 , అక్టోబర్ 25న 11 రైళ్ళ ను రద్దు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో అక్టోబర్ 23న 22503 కన్య కుమారి- దిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్, 12514 సిల్చార్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, 17016 సికింద్రాబాద్-భువనేశ్వర్ విశాఖ ఎక్స్‌ప్రెస్, 12840 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్- హౌరా మెయిల్ ఎక్స్‌ప్రెస్, 12868 పుదుచ్చేరి-హౌరా ఎక్స్‌ప్రెస్, 22826 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్- షాలిమార్ ఎక్స్‌ప్రెస్, 12897 పుదుచ్చేరి-భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్, 18464 కె ఎస్ ఆర్ బెంగళూరు-భువనేశ్వర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, 11019 సి ఎస్ టి ముంబై-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్, 12509 ఎస్ ఏం వి బెంగళూరు- గౌహతి ఎక్స్‌ప్రెస్, 18046 హైదరాబాద్- హౌరా ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 12704 సికింద్రాబాద్-హౌరా ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, 22888 ఎస్ ఏం వి టి బెంగళూరు- హౌరా హంసఫార్ ఎక్స్‌ప్రెస్, 12864 ఎస్ ఏం వి టి బెంగుళూరు- హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 09059 సూరత్-బ్రహ్మాపూర్ ఎక్స్‌ప్రెస్, 12552 కామాఖ్య- ఎస్ఏంవి బెంగళూరు ఏసీ ఎక్స్‌ప్రెస్, 22504 దిబ్రూగఢ్- కన్యాకుమారి వివేక్ ఎక్స్‌ప్రెస్, 22973 గాంధీధామ్- పూరీ ఎక్స్‌ప్రెస్ లను రద్దు చేసారు. అదేవిధంగా అక్టోబర్ 24న 03429 సికింద్రాబాద్-మాల్డా టౌన్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ , 06087 తిరునెల్వేలి- షాలిమార్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, 12703 హౌరా-సికింద్రాబాద్ ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, 22603 ఖరగ్‌పూర్-విల్లుపురం సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 18045 షాలిమార్-హైదరాబాద్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 22851 సంత్రాగచ్చి-మంగళూరు సెంట్రల్ వివేక్ ఎక్స్‌ప్రెస్, 12841 షాలిమార్ %-% ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్, 12663 హౌరా-తిరుచ్చిరాపల్లి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 12863 హౌరా-ఎస్ ఏం వి టి బెంగళూరు సూపర్ ఫాస్ట్ ఎక్చ్‌ప్రెస్, 18047 షాలిమార్-వాస్కోడగామా ఎక్స్‌ప్రెస్, 12839 హౌరా- ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ మెయిల్, 22644 పాట్నా- ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ , 06090 సంత్రాగచ్చి- ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ , 18117 రూర్కెలా-గుణపూర్ రాజ్య రాణి ఎక్స్‌ప్రెస్, 08421 కటక్- గుణుపూర్ మెము, 08521 గుణుపూర్-విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ ,07471 పలాస-విశాఖపట్నం మెము, 20837 భువనేశ్వర్-జునాగర్ ఎక్స్‌ప్రెస్ ,18447 భువనేశ్వర్-జగ్దల్పూర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ ,18417 పూరీ-గుణుపూర్ ఎక్స్‌ప్రెస్ ,20842 విశాఖపట్నం-

- మిగతా 2లో..

## రేపు కడప జిల్లాలో పర్యటించనున్న వైఎస్ జగన్



**పులివెందుల-సూర్య వాస్తవం**

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ వైఎస్సార్ కడప జిల్లాలో పర్యటనించనున్నట్లు వ్యక్తిగత కార్యదర్శి నాగేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారము ఉదయం 10 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10.50 గంటలకు గుంటూరు జీజీహెచ్‌కు చేరుకుంటారు. అక్కడ చికిత్స పొందుతున్న బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం వైఎస్సార్ జిల్లా బద్వేలు చేరుకుని ప్రేమోన్మాది దాడిలో గాయపడి మృతి చెందిన దస్తగిరమ్మ కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 3 గంటలకు పులివెందులకు చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు పులివెందులలో ప్రజలకు కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ పలు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు.

### వ్యవస్థలను గాడిలోకి

## తీసుకొస్తున్నాం..!

### - హోంమంత్రి వంగలపూడి అనిత



**అమరావతి-సూర్య వాస్తవం**

వైసీపీ ప్రభుత్వంలో గాడి తప్పిన వ్యవస్థలను తిరిగి గాడిలోకి తీసుకువస్తున్నామని హెూం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. వైసీపీ నాయకులకు తాము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని.. ప్రజలకే తాము జవాబు దారితనంగా ఉంటామని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఏపీలో ఎక్కడ కూడా సీ.సీ కెమెరాలు పని చేయడం లేదని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాయలంలో హోం మంత్రి వంగలపూడి అనిత మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థను గాడిలో పెట్టడానికి వందల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గంజాయి పండించి వైసీపీ నాయకులు అక్రమాలకు

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించం డి


### తిరుపతి ఐఐటీకి

## జాతీయ 'జల పురస్కారం'

**శ్రీకాళహస్తి -సూర్య వాస్తవం**

ఏర్పేడు సమీపంలో ఉన్న తిరుపతి ఐఐటి ప్రతిష్టాత్మక నేషనల్ వాటర్-2023 అవార్డును అందుకుంది. న్యూఢిల్లీ వేదికగా మంగళవారం నిర్వహించిన 5వ జాతీయ జల పురస్కారాలు-2023 కార్యక్రమం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, జలశక్తి మంత్రి శ్ సి.ఆర్.పాటిల్ చేతుల మీదుగా ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ ఈ అవార్డును అందుకున్నారు. ఐఐటీ క్యాంపస్‌లో ఒక ఆదర్శవంతమైన నీటి సంరక్షణ వ్యవస్థను మెరుగు పరచడంతో తమకీ అవార్డు లభించిందనీ, ఇది తమకెంతో గర్వకారణమని ప్రొఫెసర్ సత్య నారాయణ అన్నారు.



# 30 విమానాలు టార్గెట్

(మొదటిపేజీ తరువాయి)
బెదిరింపులు రాగానే.. అధికారులను అప్రమత్తం చేశామని విస్తారా ప్రతినిధి ప్రకటనలో పేర్కొన్నారు. ఒక వారం వ్యవధిలోనే భారతీయ విమానయాన సంస్థలకు 120 కంటే ఎక్కువ బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో బాంబు బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలతోపాటు నో ఫ్లై జాబితాలో చేర్చేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కె. రామ్మోహన్‌నాయుడు సోమవారం అన్నారు. పౌర విమానయాన భద్రతకు వ్యతిరేకంగా చట్టవిరుద్ధమైన చట్టం (ఎస్‌యుఎఎస్‌సిఎ) 1982కి సవరణలు తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ చట్టసవరణ వల్ల నేరస్తులను అరెస్టు చేయవచ్చు. కోర్టు ఆదేశాలు లేకుండా విచారణ చేయవచ్చు. విమానాలకు బాంబు బెదిరింపులకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించేలా ఎయిర్‌క్రాఫ్ట్ భద్రతా నియమాలలో మార్పులు చేయబోతున్నట్లు కేంద్ర విమానయాన మంత్రి తెలిపారు.

## అంతర్జాతీయ సమస్యలపై
# చర్చలకు ముఖ్య వేదిక బ్రిక్స్

(మొదటిపేజీ తరువాయి)
అన్నారు. గతేడాది జోహెన్స్‌బర్గ్‌లో జరిగిన దాని శిఖరాగ్ర సమావేశంలో బ్రిక్స్ విస్తరించిన తర్వాత జరుగుతున్న మొదటి సమావేశం ఇది. బ్రిక్స్ సదస్సులో భాగంగా ప్రధాని మోడీ రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లతో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉంది.

## వ్యవస్థలను గాడిలోకి
# తీసుకొస్తున్నాం..!

(మొదటిపేజీ తరువాయి)
పాల్పడ్డారని విమర్శలు చేశారు. ఐదేళ్లలో జరిగిన దాడులు, అత్యాచారాలు, హత్యలపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్‌కు అస్సలు స్పెషల్ కోర్టు అంటే తెలుసా అని ప్రశ్నించారు. గతంలో నేరం జరిగితే 6 నెలలు దాటినా నిందితులు దొరికేవారు కాదని అన్నారు. ఇప్పుడు ఘటన జరిగిన 24 గంటల్లో నిందితులను పట్టుకుంటున్నామని తెలిపారు. గతంలో మహిళపై అఘాయిత్యాలు జరిగితే జగన్ ఎందుకు పరామర్శించలేదని హోం మంత్రి వంగలపూడి అనిత అడిగారు.

# ఒడిశా, పశ్చిమబెంగాల్ వైపు దూసుకువస్తున్న 'దానా' తుఫాన్



**న్యూఢిల్లీ -సూర్య వాస్తవం:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం 'దానా' తుఫానుగా మారిందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) మంగళవారం పేర్కొంది. ఇది ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాలవైపు పయనిస్తోందని, వచ్చే మూడు రోజుల పాటు రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ.. పారాదీప్ (ఒడిశా)కి ఆగేయంగా 700కి.మీ, సాగర్ ద్వీపానికి (పశ్చిమబెంగాల్) దక్షిణ ఆగేయంగా 750 కి.మీ, ఖేపుపరా (బంగ్లాదేశ్) ఆగేయంగా 730 కి.మీ దూరంలో కేంద్రీకృతమైంది. శుక్రవారం ఉదయం పూరీ సాగర్ ద్వీపం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని ఐఎండి అంచనావేసింది. తుఫాను ప్రభావంతో ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల వెంబడి గంటకు 60 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు 100 -110 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. ఒడిశాలోని పూరి, కుర్దా, గంజామ్, జగత్సింగ్‌పూర్ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. దానా తుఫాను ప్రభావంతో మెరుపులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. 14 ప్రభావిత జిల్లాల్లోని విద్యాసంస్థలకు అక్టోబర్ 23 నుండి 25 వరకు మూసివేయాలని ఒడిశా ప్రభుత్వం ఆదేశించింది. అదేవిధంగా పశ్చిమబెంగాల్‌లోని పుర్బా, పశ్చిమ మేదినీపూర్, నార్త్ 24 పరగణాలు, సౌత్ 24 పరగణాల జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించింది. దానా తుఫాను ప్రభావంతో తమిళనాడులోని రామేశ్వరంలో మంగళవారం తెల్లవారు జామునుండి భారీ వర్షం కురుస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నగరమంతా జలమయమైంది.

# దానా తుఫాను దృష్ట్యా 67 రైళ్ల రద్దు

(మొదటిపేజీ తరువాయి)
భువనేశ్వర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ,22874 విశాఖపట్నం-దిఘా ఎక్స్‌ప్రెస్ ,18118 గుణుపూర్-రూర్కెలా రాజ్య రాణి ఎక్స్‌ప్రెస్ ,22820 విశాఖపట్నం-భువనేశ్వర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ ,08532 విశాఖపట్నం- బ్రహ్మపూర్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ,12842 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్- షాలిమార్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ,22808 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్- సంత్రాగచ్చి ఏసీ ఎక్స్‌ప్రెస్ ,15227 ఎస్ ఏం వి టి బెంగళూరు-ముజఫర్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ,20838 జునాగర్ రోడ్-భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్ ,18448 జగదల్పూర్-భువనేశ్వర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ ,06095 తాంబరం- సంత్రాగచ్చి ఎక్స్‌ప్రెస్ ,12246 ఎస్ ఏం వి బెంగళూరు- హౌరా దురంతో ఎక్స్‌ప్రెస్ ,18418 గన్‌పూర్-పూరి ఎక్స్‌ప్రెస్,17479 పూరి-తిరుపతి ఎక్స్‌ప్రెస్ ,08522 విశాఖపట్నం- గుణుపూర్ ప్యాసింజర్ స్పెషల్, 07470 విశాఖపట్నం- పలాస మెము , 18526 విశాఖపట్నం- బ్రహ్మపూర్ ఎక్స్‌ప్రెస్ లను రద్దు చేసారు.
అంతేకాకుండా అక్టోబర్ 25న 09060 బ్రహ్మపూర్-సూరత్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ,22873 దీఘా %-% విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ ,22819 భువనేశ్వర్-విశాఖపట్నం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ ,08531 బ్రహ్మపూర్-విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ 08521 గుణుపూర్ - విశాఖపట్నం ప్యాసింజర్ ప్రత్యేకం ,18525 బ్రహ్మపూర్-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ , 08422 గుణుపూర్ %-% కటక్ ఎక్స్‌ప్రెస్ ,20807 విశాఖపట్నం- అమృత్‌సర్ హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ ,18418 గన్‌పూర్ -పూరి ఎక్స్‌ప్రెస్ ,08522 విశాఖపట్నం- గుణుపూర్ ప్యాసింజర్ స్పెషల్ , 18417 పూరి %-% గుణుపూర్ ఎక్స్‌ప్రెస్ ,లను రద్దు చేసారు.

# డ్రోన్ సమ్మిట్-2024' ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)
బెస్ట్ సీటీ అని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇండియా బ్రాండ్ ను ప్రమోట్ చేశారని, డిజిటల్ కరెన్సి విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు అత్యధికంగా డిజిటల్ కరెన్సి వాడుతున్న దేశం ఇండియా అని తెలిపారు.

భవిష్యత్తులో డేటా ఆస్తిగా మారుతుందని, మీ దగ్గర డేటా ఉంటే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాడి అద్భుతాలు చెయ్యొచ్చునని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రోన్ లకు ప్రోగ్రాం ఇచ్చి ఇన్మర్మేషన్ తెప్పించుకోవచ్చునని, వరదల సమమంలో ఆహారాన్ని ఫుడ్ సప్లైకి వాడామని చెప్పారు. లక్షా 50 వేల మందికి డ్రోన్ ద్వారా ఆహరం అందించామన్నారు. సిటీలో ఎంత చెత్త పేరుకుపోయిందో డ్రోన్ లు పంపి తెలుసకున్నామన్నారు. దీంతో ఆ చెత్తను వెంటనే ఎత్తేశామని, రేపు ఇదే డ్రోన్ ఓ గేమ్ చేంజర్ అవుతందని ఆయన పేర్కొన్నారు. దీన్ని వ్యావసాయం, మూళిక సధుపాయాలు విషయంలో వాడడం ద్వారా అద్భుతాలు సాధించొచ్చునని అన్నారు. వాటిని ట్రాఫిక్ వైలేషన్, డ్రంకన్ వైలేషన్‌లు జరగకుండా చూస్తున్నామని, భవిష్యత్తులో తప్పుచేసి వారిని పట్టుకోవడానికి డ్రోన్‌లు వాడుతామని చెప్పారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోందో మీకు చెప్పదల్చుకున్నానని.. డ్రోన్ తయారీ దారులకు ఈ సదస్సు ద్వారా ఓ అవకాశం వస్తుందన్నారు. ఇప్పుడు కొన్ని దేశాలు డ్రోన్ లను యుద్ధాలకోసం వాడుతున్నారని.. తాను మాత్రం డ్రోన్ ద్వారా డెవలెప్‌మెంట్ చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబుతోపాటు పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పలువురు రాష్ట్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు విజయవాడ కృష్ణానది ఒడ్డున బెర్మ్ పార్కు వద్ద సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 5 వేల డ్రోన్లతో దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షోతో పాటు లేజర్ షో తదితర కార్యక్రమాలు ఉంటాయి. ఈ సదస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వక్తలు, ప్రతినిధులు పాల్గొంటారు. వెయ్యి మంది వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, నిపుణులు వస్తారు. డ్రోన్ల తయారీ, వ్యవసాయ లాజిస్టిక్స్, పర్యావరణ పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ, ఆరోగ్యం తదితర రంగాల్లో డ్రోన్ల వినియోగంపై 9 చర్చా సెషన్లు ఉంటాయి. డ్రోన్ల సాంకేతికత వినియోగంపై కీలకమైన నాలుగు ప్రజెంటేషన్లు, ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ఉంటాయి. వేదిక వద్ద దేశవ్యాప్తంగా డ్రోన్ తయారీదారుల ఉత్పత్తులకు సంబంధించిన 40 ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు.

### ప్రపంచానికే డ్రోన్ హబ్‌గా ఏపీ.. ఇది బెస్ట్ పాలసీ
**- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**



**అమరావతి-సూర్య వాస్తవం:** దేశంలో మొదటిసారి డ్రోన్ సమ్మిట్ ఢిల్లీ బయట జరుగుతోందని కేంద్రం పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం డ్రోన్ సమ్మిట్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ... "నేను మంత్రిని అయ్యాక చాలా మంది ముఖ్యమంత్రులు ఎయిర్‌పోర్టులు, హెలిపోర్టుల గురించి అడిగారు. అయితే ఏపీ ముఖ్యమంత్రి మాత్రం ఎయిర్‌పోర్టులతో పాటు కనెక్టివిటీ, డ్రోన్‌ల ప్రాధాన్యం గురించి మాట్లాడారు" అని తెలిపారు.

**భవిష్యత్తును ఊహిస్తారు...**
ఇంత మంచి వాతావరణంలో డ్రోన్ సమ్మిట్ కోసం ఏర్పాటు చేయడం పట్ల ఏపీ ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ భవిష్యత్తును విజన్ చేసి విజన్ 2020 గురించి ఆలోచించారని.. 1996 నాడే ఆయన 2020 గురించి ఆలోచించారని తెలిపారు. వచ్చే ఎన్నికల గురించి చంద్రబాబు ఆలోచించరని.. భవిష్యత్తును ఊహిస్తారని చెప్పారు. అందుకే హైదరాబాద్ అన్ని రంగంగాల్లో నేడు అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. 1996లో చంద్రబాబు హైదరాబాద్ గురించి ఎలా మాట్లాడారో అలాగే ఇప్పుడు అదే జీల్‌తో డ్రోన్ గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో క్యాబినెట్ మినిస్ట్రీలో ఒక యువకుడికి అవకాశం ఇవ్వాలని భావించి.. తనకు కేంద్రమంత్రి పదవి ఇచ్చారని చెప్పుకొచ్చారు.

**ప్రధాని కూడా ఆనందించారు..**
డ్రోన్ నెట్‌వర్క్‌లో ఎంతో పొటన్షియల్ ఉందని ఆయన గుర్తించారన్నారు. విజయవాడలో వరదల సమయంలో డ్రోన్‌లను సహాయ కార్యక్రమాలకు, ఫుడ్ సప్లైకి వాడారన్నారు. డ్రోన్ ద్వారా ఆహారం, పాలు, మందులు అందించారని తెలిపారు. డ్రోన్‌లను ఇలా వాడడాన్ని ప్రధాని మోడీ కూడా చూసి ఆనందించారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇండియాను ప్రపంచంలోనే గొప్ప పొజిషన్‌లో నిలిపారని కొనియాడారు. ఇండియాను చూసి నేర్చుకోవాలని వివిధ దేశాల నాయకులు అనుకుంటున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా సివిల్ ఏవియేషన్‌లో ఎన్నో అద్భుతాలు జరిగాయన్నారు. అంతకుముందు ఇండియాలో 74 ఎయిర్‌పోర్టులు ఉంటే.. ఇప్పుడు 157 ఎయిర్‌పోర్టులు ఏర్పాటయ్యాయన్నారు. రానున్న రోజుల్లో వీటిని మరింతగా పెంచుతామని స్పష్టం చేశారు.

**మహిళలకూ ఉపాధి...**
డ్రోన్‌లో వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానం వచ్చిందన్నారు. ఇలాంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీకి తేవాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తారన్నారు. ద

ఈ డ్రోన్ సెక్టర్‌లో ఇక్కడి వారు ముందుకు రావాలని.. నిర్మాణాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అందుకే డ్రోన్ రూల్స్ 2021ను చాలా సరళతరం చేశామని వెల్లడించారు. దీనికి అదనంగా డ్రోన్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తున్నామని.. డ్రోన్ ఇండస్ట్రీపై మరింత రీసెర్చి జరగాలనేది తమ అభిమతమన్నారు. 26,500 డ్రోన్‌లు రిజిస్టర్ అయి ఉంటే ప్రధాని దాన్ని లక్షకు చేర్చాలని చెప్పారన్నారు. డ్రోన్ దీదీ ప్రోగ్రాం ద్వారా దేశంలో మహిళలకు ఉపాధి కూడా కలుగుతోందన్నారు. ఏపీ ఇప్పుడు డ్రోన్ పాలసీని రూపొందిస్తోందని.. అందరితో మాట్లాడి దాన్ని రూపొందించడంతో ఇదే బెస్ట్ పాలసీ అవుతుందని స్పష్టం చేశారు. 6000 మంది కంటే ఎక్కవ మంది ఈ ఈవెంట్‌లో పాల్గొనాలని ఉత్సాహం చూపారన్నారు. ఇండియాలోనే కాదు ప్రపంచానికే ఏపీ డ్రోన్ హబ్‌గా మారాలని కోరుతున్నానని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# చంద్రబాబు, పవన్ కు మోదీ నిర్దేశం..

**కాకినాడ-సూర్య వాస్తవం**
దేశంలో ఒకే ఒక్క ఎన్నికలు తేవాలన్నది మోడీ టార్గెట్. కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టిన మోడీ.. ఎన్నికల నిర్వహణలో సంస్కరణలు తీసుకురావాలని భావిస్తున్నారు. అందుకు వ్యతిరేక కూటమి అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఎన్డీఏ భాగస్వామి పక్షాలు మాత్రం ఆహ్వానిస్తున్నాయి. మోడీ అనుకున్నట్టు జరిగితే ఏపీలో రాజకీయాలు ఒక్కసారిగా మారనున్నాయిఏపీలో కూటమి నేతల స్వరం మారుతోంది. వారి నోట ఎన్నికల మాట వినిపిస్తోంది.కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలకు సమాయత్తం అవుతున్న వేళ.. ఏపీలో కూటమి పార్టీల నేతలు సైతం అందుకు సిద్ధమవుతున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చింది. తిరుగులేని విజయం సాధించింది. 175 అసెంబ్లీ సీట్లకు గాను.. ఏకంగా 164 స్థానాలతో సత్తా చాటింది. వైసీపీ 11 స్థానాలకే పరిమితం అయ్యింది. కనీసం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బిజెపి.. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో టిడిపి భాగస్వామి అయింది. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొలువుదీరి నాలుగు నెలలు అవుతోంది. కానీ కేంద్రం మాత్రం ఈసారి జమిలికి సిద్ధపడుతోంది. లోక్సభ తో పాటు అన్నిరాష్ట్రాల అసెంబ్లీలకు



ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి అత్యున్నత కమిటీని సైతం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నివేదికలు కూడా ఇచ్చేసింది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో దీనికి ఆమోదం ముద్ర వేయాలని కేంద్రం భావిస్తోంది. అయితే ఇండియా కూటమి వ్యతిరేకిస్తుండగా.. భాగస్వామ్య పార్టీలుగా ఉన్న టిడిపి ఆహ్వానించింది. చంద్రబాబు సైతం మద్దతు తెలిపారు.అయితే కేంద్ర చర్యలతో ఇప్పుడు ఏపీలో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోతున్నాయి. ముందస్తు ఎన్నికలు వస్తాయని అంచనా వేస్తున్న విపక్ష నేత జగన్ పార్టీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నారు. 2027 ద్వితీయార్థంలో ఎన్నికలు తప్పకుండా వస్తాయని భావిస్తున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న వైసీపీకి ఇది మంచి తరుణం అని భావిస్తున్నారు. మళ్లీ పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందని నమ్మకంగా చెబుతున్నారు. పార్టీ బలోపేతం పై పూర్తి దృష్టి పెట్టారు. నాలుగు నెలల పాలనలో టిడిపి కూటమి సర్కార్ విఫలమైందని ఆరోపిస్తున్నారు.అయితే జమిలి ఎన్నికల విషయంలో చంద్రబాబు కేంద్రపెద్దలకు పూర్తి మద్దతు ప్రకటించారు. హర్యానాలో జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశ అనంతరం సైతం ఇదే విషయం చెప్పుకొచ్చారు. నిన్న పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో జరిగిన సమావేశంలో సైతం ముందస్తు ఎన్నికల ప్రస్తావన ఎక్కువగా తీసుకొచ్చారు. ప్రధాని మోదీ గెలుపు ఫార్ములాను ప్రస్తావించారు. గుజరాత్ లో వరుసగా బిజెపి గెలిచిన వైనాన్ని వివరించే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో మూడు పార్టీల కూటమి కొద్దికాలం పాటు ముందుకు సాగితేనే రాష్ట్ర ప్రయోజనాలు సాధ్యమని తేల్చి చెప్పారు. అందుకే మిగతా రెండు పార్టీలతో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అయితే అదే సమయంలో పవన్ సైతం కేంద్ర పెద్దల ఎన్నికల నిర్వహణకు మద్దతు తెలిపారు. ప్రధాని మోదీ ఆయనకు దిశా నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. మొత్తానికైతే మోదీ సూచనతో చంద్రబాబు, పవన్ రాజకీయ ఆట ప్రారంభించారు. ఎంతవరకు తీసుకెళ్తారో చూడాలి.

# శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలించిన జేఈవో గౌతమి

**తిరుపతి-సూర్య వాస్తవం:** తిరుపతిలోని అలిపిరి జూపార్క్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను టిటిడి జేఈవో గౌతమి మంగళవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ప్రతిష్టాత్మకంగా శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆరు అంతస్తులతో 50 వేల ఎస్‌ఎఫ్ టీ విస్తీర్ణంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. 2025 మార్చి నాటికి పనులు పూర్తి చేసేందుకు అదనంగా కార్మికులను ఏర్పాటు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం అద్భుతమైన సేవలు అందిస్తోందని,



ఎంతో మంది పేదలు మెరుగైన గుండె వైద్యసేవలు పొందుతున్నారని చెప్పారు. నూతనంగా నిర్మించే చిన్నపిల్లల ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అంతకుముందు ఆసుపత్రి నిర్మాణ పనులపై జేఈవో, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. తర్వాత జేఈవో ఆసుపత్రిలో జరుగుతున్న సివిల్, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. జేఈవో వెంట స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్ వి కుమార్, సిఇ సత్యనారాయణ, శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ డా.శ్రీనాథ్ రెడ్డి, ఎస్ఈ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, ఈఈలు కృష్ణారెడ్డి, మల్లికార్జున ప్రసాద్, ఇతర అధికారులు ఉన్నారు.

# పౌరులకు వేగవంతంగా సేవలు అందించి
# రెవెన్యూ శాఖ ప్రతిష్ఠ పెంచాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**




**అన్నమయ్య - సూర్య వాస్తవం:** ప్రభుత్వ యంత్రాంగంలో అత్యంత కీలకమైనది రెవెన్యూ శాఖ. పౌరులకు వేగవంతంగా సేవలు అందించి శాఖ యొక్క ప్రతిష్టను పెంచేందుకు ప్రతి అధికారి, సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో... రాయచోటి డివిజన్ రెవిన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా... ముఖ్యమంత్రి, భూ పరిపాలన శాఖ కార్యాలయాలు, పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారం, డివిజన్ లో ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్స్ పరిశీలన, హైకోర్టు, ఆర్టిఐ, జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసులు, భూసేకరణ, అలియనేషన్ ప్రతిపాదనలు, నీటి పన్ను వసూళ్లు, డివిజన్ స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తీర్మానాలు వాటి అమలు, ఓటరు జాబితా సవరణ తదితర అంశాలలో జిల్లా కలెక్టర్ సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యం. ఏదైనా సమస్య వచ్చినప్పుడు వాటిని క్షుణ్ణంగా చదివి తీసుకోవాల్సిన చర్య పై ప్రణాళిక బద్ధంగా కార్యాచరణను అమలు చేయాలన్నారు. రెవిన్యూ చట్టాలు.. విధులను బాధ్యతగా అమలు చేయాలని.. విధుల అమలులో చిత్తశుద్ధి, అంకితభావం ఉండాలి. ప్రభుత్వ ఆలోచనలు క్షేత్రస్థాయిలో అమలు కావాలి. అప్పుడే ప్రజలకు రెవెన్యూ శాఖ పైన ప్రభుత్వం పైన ఎంతో నమ్మకం ఏర్పడుతుంది. పిజిఆర్ఎస్ దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలి. వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఉద్యోగి పనితీరు మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. అంశాల వారీగా సమీక్షలో భాగంగా... సీఎమ్ఓ కార్యాలయం నుంచి ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, పరిష్కరించినవి, ప్రగతిలో ఉన్నవి ఎన్ని, పెండింగ్ కు గల కారణాలపై మండలాల వారీగా తాసిల్దార్లతో సమీక్షించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య పై ఫిర్యాదు అందగానే అది మన పరిధిలో ఉందా లేదా పై స్థాయిలో ఉందా అని అర్థం చేసుకోవాలి. సదరు ఫిర్యాదు పై క్షేత్రస్థాయిలో విచారణ చేయాలి, అవసరమైనప్పుడు నోటీసు ఇవ్వాలి. వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇందులో నోటీసులు ఇవ్వాల్సినవి ఎన్ని, క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాల్సినవి ఎన్ని అన్న విషయంలో పూర్తి అవగాహన కలిగి ఉండాలి. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుంది. ఏ సమస్య పైన అయినా కాలాతీతం చేయకుండా వేగంగా నాణ్యతగా పరిష్కరించడమే మన ధ్యేయం కావాలని ఆ దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులలో మొత్తం దరఖాస్తులు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, ప్రగతిలో ఉన్నవి ఎన్ని, ఎస్ఎల్ఏ పరిధిలో ఉన్న దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తుల పై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. భూ సమస్యలపై అధికంగా వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ ఎస్ఎల్ఏ పరిధి దాటకుండా వాటిని పరిష్కరించాలని సూచించారు. ఆయా మండలాలలో జరుగుతున్న ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ పరిశీలన ప్రగతిపై కూడా సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ భూములకు తగు రక్షణ కల్పించాలన్నారు. నీటి పన్ను వసూళ్లను, నీటి వినియోగదారుల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పౌర సేవలకు సంబంధించి సిటిజన్ చార్టర్ ప్రకారం కులం, ఆదాయం, నివాస, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు మొదలైన ధృవపత్రాల జారీ ద్వారా నిర్ణీత కాలంలోపు జారీ చేయాలని పౌరులను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుకోరాదని సూచించారు. స్మశాన వాటికలకు సంబంధించి స్థలం నిమిత్తం దరఖాస్తులు వస్తే వాటిని త్వరగా పరిష్కరించాలి. స్థలం అందుబాటులో ఉంటే వెంటనే మంజూరు చేయాలి లేకపోతే అనువైన స్థలాన్ని మరొకచోట పరిశీలించి స్థల కేటాయింపు చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన పరిపాలనా సంస్కరణలను పటిష్టంగా అమలు చేసి వాటి ఫలాలు అర్హులకు అందేలా కృషి చేయాలన్నారు. అనంతరం అజెండాలోని పలు అంశాలలో తాసిల్దార్లు వెలిబుచ్చిన సందేహాలకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, ఆర్డిఓ రంగస్వామి, ఎస్ డి సి రామసుబ్బయ్య, జిల్లా సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, రాయచోటి డివిజన్ తాసిల్దార్లు, డిటీలు, కలెక్టరేట్ ఏఓ నాగభూషణం, సెక్షన్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## వరి పంటలో కాలి బాటలు తప్పనిసరిగా తీసుకోవాలి

**- వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి**



**దువ్వూరు - సూర్య వాస్తవం:** రైతులు వరి పంట నాటిన తర్వాత ప్రతి ఒక్కరూ కాలిబాటలు తీయడం వలన పంటకు బాగా గాలి వస్తుందని, తెగుళ్లు బాధ తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం సంగటి తిమ్మాయపల్లె, మీర్జఖాన్ పల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పైరులో ఎరువుల యాజమాన్యం, చీడపీడల నివారణ వేరుశనగలు పంటలో జిప్సం వాడుట వలన కలిగే లాభాలు రైతులకు తెలియజేశారు. అనంతరం పంట పొలాలు సందర్శించి సస్యరక్షణ చర్యలు ఏవిధంగా చేపట్టాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి అమీర్, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ మెగా సుస్మిత, రైతులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురవుతున్న మట్లిరా చెరువు

**- అనుభవంలో ఉన్న భూమికి పట్టా ఇచ్చారంటూ బాధితుల ఆవేదన**

**- తహశీల్దారును వేడుకొన్న పట్టించుకోని వైనం**

**రాయచోటి - సూర్య వాస్తవం:** వీరబల్లి మండలంలోని మట్లి సమీపానగల రాచెరువు రోజురోజుకు ఆక్రమణకు గురవుతున్న సంబంధ రెవెన్యూ అధికారులు పట్టి పట్టనట్లు ఉన్నారంటూ మట్లి గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల జరిగిన భూ పంపిణీలో పుల్లంరాజు గారి పల్లికి చెందిన కొందరు రైతులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారికి మొండి చేయి చూపి అనుభవంలో ఉన్న భూమిని వీఆర్వో పట్టా చేశారంటూ స్థానిక తహసిల్దార్ శ్రావణి ని వారు మొర పెట్టుకోగా ఎలాంటి స్పందన లేదన్నారు. తమకు 58 సెంట్లు భూమి మాత్రమే పట్టా ఉందని తమకు ఆనుకొని ఉన్న భూమిని సాగు చేసుకుంటున్నప్పటికీ తమకు తెలియకుండా వీఆర్వో అసైన్మెంట్ లో పట్టా పెట్టించి ఇప్పుడు సబ్ డివిజన్ కు వచ్చారని వారు వాపోయారు. తమకు అన్యాయం జరిగితే కలెక్టర్ ను ఆశ్రయిస్తామని వారు పేర్కొన్నారు.

## జైపూర్ పరికరాల అమరికా శిభిరాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** జైపూర్ పరికరాల అమరికా శిభిరాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కర్నాటక రాష్ట్రం, హుబ్లి, విద్యానగర్ కు చెందిన ఆల్ ఇండియా జైన్ యూత్ ఫెడరేషన్ (రి) మహవీర్ లింబ్ సెంటర్ సహకారంతో ప్రొద్దుటూరు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర్ల పేట లోని సంస్థ కార్యాలయంలో ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉచిత జైపూర్ కృత్రిమ కాలు, చెయ్యి అమరిక శిబిరం నిర్వహిస్తున్నామని, దివ్యాంగులను పరీక్షించి అవసరమైన వారికి కొలతలు తీసుకొని కృత్రిమ అవయవములు (కాలు, చెయ్యి) అమర్చుతారని వివరించారు. అవసరమైన వారు 24వ తేదీ గురువారంలోపు పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. శిభిరంలో కొలతల ప్రకారం తయారు చేసిన కృత్రిమ కాలు, చెయ్యి అమర్చుతారని, ఈ క్యాంపు నందు పిల్లల నుంచి పెద్దల వరకు 70 సంవత్సరాల లోపల వారు అర్హులని తెలిపారు. జగద్విఖ్యాత జైపూర్ వారి కృత్రిమ కాలు, చేయి అమర్చడంవల్ల అందరిలాగ నడవవచ్చు, పరిగెత్తవచ్చు, నాట్యము చేయవచ్చు, ఈత కొట్టవచ్చు, సైకిల్ తొక్కవచ్చు, అన్ని పనులు సాధారణ వ్యక్తిలాగ చేసుకోవచ్చని వివరించారు. పేరు నమోదు కొరకు సన్నుతి శ్రీధర్ 9966166359, యస్. సత్యనారాయణ 9849134570, నరసింహులు 8374095280, సుబ్రహ్మణ్యం 9000490905 నెంబర్లు సంప్రదించాలని సూచించారు. క్యాంపుకు వచ్చువారు ఆధార్ జిరాక్స్, వికలాంగుల సర్టిఫికేట్ జిరాక్స్ తో రావాలని తెలిపారు.

## అనాథ చిన్నారులకు ఆర్థిక సహాయం



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** స్థానిక సంజీవనగర్ లో తల్లి తండ్రి మృతి చెందడంతో అనాథలైన పిల్లలకు మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. వార్డుకు చెందిన నాగరాజు 2019లో, అతని భార్య చిన్న కులాయమ్మ ఈనెల 20న మృతి చెందడంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలై పెద్దమ్మ, పెద్ద కులాయమ్మ ఇంటి వద్ద ఉంటున్నారనే విషయం తెలుసుకున్న పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి చలపతిరావు విషయాన్ని చల్లా మహేష్ కి తెలిపి తల్లిదండ్రులు మృతి చెందిన పిల్లలకు ఆర్థిక సహాయం 5000 రూపాయలు పెద్ద కులాయమ్మకి ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజీవైఎం పట్టణ కన్వీనర్ చింత మోహన్ బాబు, కూరగాయల మార్కెట్ టిడిపి లీడర్ షేక్ ఖాదరవల్లి, టిడిపి లీడర్ సుర సుర శంకర్, బిజెపి పట్టణ ఎస్టీ మోర్చా రాగల రమణయ్య, మాజీ కౌన్సిలర్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు రక్తదానం



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** కర్నూలు జిల్లా చాగలమర్రి మండలం పెద్ద వంగలి గ్రామానికి చెందిన నూర్జహాన్ అనే మహిళ కాలి ఆపరేషన్ కొరకు హారిక ఆసుపత్రి నందు చికిత్స కొరకు చేరగా అక్కడి వైద్యులు డాక్టర్ నాగయ్య గారు ఆమెకు ఏ పాజిటివ్ రక్తం అవసరమని తెలుపగా వారి బంధువులు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణను సంప్రదించగా ఆయన ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ లోని సభ్యుడు (ఫోటోగ్రాఫర్) రాజ కులాయప్ప చే రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా రక్తదాతకు రోగి బంధువులు మరియు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## మధురం.. సీతాఫలం



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రకృతి ద్వారా సంపూర్ణ శక్తి, ఆరోగ్యాన్ని కలిగించే ఆహార పదార్థాల్లో పండ్లు ముఖ్యమైనవి. పండ్లు ద్వారా శరీరానికి త్వరితగతిన శక్తి అందుతుంది. మన దేశంలో కొన్ని రకాల పండ్లు విరివిగా చౌకగా లభిస్తాయి. అందులో సీతాఫలం ఒకటి. అయితే ఇది ఒకప్పటి మాట. ప్రస్తుతం సీతాఫలాలు ప్రియం అయ్యాయి. మార్కెట్ లో సీతాఫలాలు అధిక ధరలు పలుకుతున్నాయి. ఒకప్పుడు సామాన్యులకు సైతం అందుబాటు ధరల్లో లభించే సీతాఫలాలు నేడు అందనంత ఎత్తుకు చేరాయి. ఆకాశాన్నంటుతున్న ధరలతో సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు సీతాఫలాలు రుచి చూసే పరిస్థితి లేకుండా పోయింది. కొండపల్లి సీతాఫలం కనుమరుగవుతోంది. పేదల యాపిల్ గా పిలువబడే సీతాఫలం మన దేశంలోని అన్ని ప్రాంతాల్లో దొరికినప్పటికీ దక్షిణాదిలోని కొండపల్లి గట్టుపై అధికంగా పండేవి. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాల్లో విరివిగా లభించేవి. కొండపల్లి గట్టుపై సీతాఫలాలకు పంచాయతీ అధికారులు వేలం పాట నిర్వహించే వారు. వేలం పాట దక్కించుకున్న వ్యాపారులు గట్టుపై చెట్లకు కాపలా ఉంచడమే కాకుండా కాయలు కోయించి బుట్టల చొప్పున విక్రయాలు జరిపేవారు. కొండపల్లి సీతాఫలం అందుబాటు ధరల్లో లభ్యమయ్యే సమయంలో తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల వారు ఇక్కడికి వచ్చి కొనుగోలు చేసేవారు. ఇక్కడి నుంచి పలు ప్రాంతాలకు రావాణా జరిగేవి. గత దశాబ్ద కాలానికి పైగా ఇక్కడ ఆ పరిస్థితి లేకుండా పోయింది. కొండపల్లి గట్టుపై సీతాఫలాల దిగుబడి తగ్గిపోయింది. గట్టుపై అక్కడక్కడా కాపు వచ్చినా కోతులు తినేస్తున్నాయి. వేలం పాట నిర్వహించేంత కాయల దిగుబడి రాకపోవడంతో పాట నిలిపివేశారు. గట్టుపైకి వెళ్లిన వారికి ఎక్కడైనా నాలుగైదు కాయలు కనిపిస్తే కోసుకొని తింటున్నారు. తెచ్చుకుంటున్నారు. కొండపల్లి సీతాఫలాలు కనుమరుగవడంతో జనగామ, రాజమండ్రి తదితర ప్రాంతాల నుంచి దిగుమతిచేసిన సీతాఫలాలను కొండపల్లి ఫలాలు అని చెబుతూ విక్రయాలు సాగించేస్తున్నారు. కొండపల్లి సీతాఫలాలు గురించి తెలిసిన వారైతే గుర్తించగలుగుతున్నారు కానీ, తెలియని వారు అవే కొండపల్లి ఫలాలు అని నమ్మి కొనుగోలు చేస్తున్నారు.

**తగ్గిన వ్యాపారాలు :** కొండపల్లి సీతాఫలం లభించక పోవడం, ధరలు పెరిగిపోవడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఫలాలు కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో వ్యాపారాలు తగ్గాయని వ్యాపారస్థులు చెబుతున్నారు. గతంలో బుట్టలు చొప్పున విక్రయించేవారమని, ప్రస్తుతం కాయలు చొప్పున విక్రయిస్తున్నామంటున్నారు. పేదల యాపిల్ ధరలు పెరిగిపోవడంతో సామాన్యులు రుచి చూసే పరిస్థితి లేకుండా పోయిందని పలువురు పేర్కొంటున్నారు.

**సీతాఫలాలతో పోషకాలెన్నో :** మధురమైన సీతాఫలంలో బోలెడు పోషకాలు ఉన్నాయి. మనిషి శరీరానికి కావలసిన సమతౌల్యమైన ఆహారాన్ని సీతాఫలం అందిస్తుంది. సీతాఫలంలోని పీచు, ఖనిజ లవణాలు, విటమిన్లు శరీరానికి శక్తినిచ్చే కొవ్వు పుష్కలంగా లభిస్తుంది. మనిషి కండరాలను దృఢంగా ఉంచే పోషకాహారాన్ని అందిస్తుంది. సీతాకాలంలో మధురమైన సీతాఫలాలు తినడం వల్ల కడుపు మంట తగ్గడమే కాకుండా జీర్ణశక్తిని కూడా పెంచుతుంది. ఎముకలను దృఢంగా చేస్తుంది.

## క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం

**- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి**



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** మరో 5 రోజుల్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ అవగాహన కొరకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే 5 రోజుల్లో పార్టీ సభ్యత్వనమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని, నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పార్టీ సభ్యత్వ నమోదులు జరపాలని వివరించారు. పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న వారికి 5లక్షల భీమాతో పాటు వారి కుటుంబానికి విద్యా, వైద్య సహాయాలు తెలుగుదేశం పార్టీ అందించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు సియం సురేష్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, పలువురు మండల గ్రామ వార్డు స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**మైదుకూరు - సూర్య వాస్తవం:** శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం కడప నగరంలోని సన్ రైస్, ఒలిస్టిక్ హాస్పిటల్ అర్జెంటుగా రక్తం అవసరం ఉండగా ఫోన్ ద్వారా ఈశ్వర్ రెడ్డికి సమాచారం అందించగా పేషెంట్లు చిలంకూరులో నివసించే వీరాంజ నేయులు, చింతకొమ్మలదిన్నె కు చెందిన గంగాదేవి లకు బ్లడ్ అత్యవసరంగా కావలసి ఉండగా రక్త దాతలు అలంకార్ పల్లెకు చెందిన రెడ్డి కుమార్, కడప సింగపూర్ సిటీకి చెందిన నాగరాజు రెడ్డి, ఫోన్ ద్వారా రెస్పాండ్ అయ్యి రక్తదానం చేసి ఆదుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాతలు రెడ్డి కుమార్, నాగరాజు రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని రక్తదానం చేసి ఆదుకోవడం ద్వారా పునర్జన్మ ప్రసాదించిన వారము అవుతామని అన్ని దానముల కంటే రక్తదానం గొప్పదని రక్తదానం చేయండి నిండు జీవితాన్ని కాపాడండి అంటూ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకట లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, సందడి అమర్నాథ్ రెడ్డి, తాటికట్ల నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బి.కొత్తకోటలో విచ్చలవిడిగా మద్యానికి రెక్కలు

- గ్రామాలలో బెల్ట్ షాపులు
- కర్ణాటక అక్రమ మద్యం
- పట్టించుకోని పోలీసులు, ఎక్సైజ్ శాఖ



**బి.కొత్తకోట- సూర్యవాస్తవం :** మండలంలో నూతన ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మద్యం పాలసీని తుంగలో తొక్కి మండలంలో ఎక్కడ చూసినా విచ్చలవిడి మద్యం అమ్మకాలకు షాపులు దక్కించుకున్న నిర్వాహకులు తెగబడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా తక్కువ రేటుకు మద్యం సరఫరా తోపాటు బెల్ట్ షాపులు నిషేధం తో పాటు బయట రాష్ట్రాల నుండి అక్రమమద్యానికి అడ్డుకట్ట వేయడానికి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు . అయితే ప్రభుత్వ ఆదేశాలు బి. కొత్తకోట మండలంలో అమలు జరగకపోగా నియంత్రించాల్సిన ఎక్సైజ్ పోలీసులు అడ్రస్ లేకపోగా స్థానిక పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో బి. కొత్తకోట మండలంలో విచ్చలవిడిగా మద్యం దుకాణదారులు పోటీలు పడి గ్రామ గ్రామాన బెల్ట్ షాపులకు శ్రీకారం చుట్టేశారు. దీనికి తోడు కర్ణాటక అక్రమమద్యం సైతం స్వైర విహారం చేస్తోంది. గతంలో కర్ణాటక అక్రమమద్యం నియంత్రణలో స్థానిక ఎక్సైజ్ పోలీసులు తో పాటు పోలీసులు సైతం కఠినంగా వ్యవహరించిన విషయం అందరికీ తెలిసిన విషయమే. అయితే నేడు అందుకు భిన్నంగా సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్యం పాలసీ పై కఠినంగా వ్యవహరిస్తానని చెప్పడం జరిగింది. అందుకు భిన్నంగా బి.కొత్తకోట మండలంలో తక్కువ ధర మద్యం అత్యధికంగా అమ్ముడుపోవడంతో మద్యం అమ్మకం దారులు స్వచ్ఛందంగా గ్రామాలకు వెళ్లి తమ మనుషులు ఏర్పాటు చేసుకొని బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ప్రభుత్వ నిర్ణయించిన ధర కంటే అధికంగా అమ్మడానికి నిర్ణయించుకున్నారు. మారుమూల గ్రామాల్లోని మద్యం ప్రియులు ప్రభుత్వం 99 రూపాయలకే మద్యం అమ్మకాలు చేస్తుంటే ఈ బెల్ట్ షాపులు వల్ల అధిక ధర చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. గతంలో మద్యం ప్రియులకు కర్ణాటక అక్రమ మద్యమే ప్రియంగా దొరికేదని నేడు ప్రభుత్వం తక్కువ ధరకు ఇస్తున్న మద్యం దుకాణదారులు బెల్ట్ షాపుల ద్వారా ఎక్కువ ధరకు మద్యం అమ్మడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మద్యం షాపులు వల్ల నిర్వాహకులు అత్యధికంగా పెట్టుబడులు పెట్టారని ఆ సొమ్ము రా బట్టుకోవడానికి అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహణకు తెరతీసినట్లు తెలుస్తోంది. ఏదేమైనా బి. కొత్తకోట మండలంలో గత రెండు మూడు రోజులుగా విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు గ్రామ గ్రామాన వెలవడంతో పాటు కర్ణాటక ఆక్రమమద్యానికి సైతం దారులు పడుతున్నాయి. మండలం లో ప్రతి పల్లె లో విచ్చల విడిగా బెల్ట్ షాపులు ఎదుచ్చగా అమ్మడం చూసి పర్నలు నోటిన వేలేసుకొని సి ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆదేశాలను సంబంధిత ఎక్సైజ్ అధికారులు తోబాటు స్థానిక పోలీసులు అమలు చేసి మద్యం అమ్మకం దారుల స్వైర విహారానికి అడ్డుకట్ట వేయకపోతే నేటి కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడం ఖాయమని సాక్షాత్తు కూటమి నాయకులే బహిరంగంగా చెప్పుకోవడం విశేషం.

# చిత్తూరును సంపూర్ణ అక్షరాస్యత జిల్లాగా మారుద్దాం

## - ఉల్లాస్ పథకాన్ని క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయండి : కలెక్టర్



**చిత్తూరు- సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా ను "ఉల్లాస్" కార్యక్రమం ద్వారా సంపూర్ణ అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికను రూపొందించి పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు "ఉల్లాస్" కార్యక్రమం పై జిల్లాస్థాయి కమిటీ సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మూడు సంవత్సరాల లో జిల్లా లోని నిరక్షరాస్యులు అందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందు కు "ఉల్లాస్" కార్యక్రమం ద్వారా పగడ్బందీ ప్రణాళికను సిద్ధం చేసుకుని అమలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలలోని మహిళా సంఘాలు ప్రభుత్వ పాఠశాల లోని మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ఆయాలు, హెల్పర్లు, వాచ్ మెన్ లు తోపాటు 15 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వయసు కలిగిన నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులు గా చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన,కుటుంబ సంక్షేమం తో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ పథకం లక్ష్యాలన్నారు. వృత్తి నైపుణ్య అభివృద్ధి, ప్రాథమిక విద్య,సమానత్వాన్ని అందించటంతో పాటు సంపూర్ణ వయోజన విద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించడం ఉల్లాస్ పథకం లక్ష్యాలని వివరించారు. జిల్లాలో ఈ నెల 30వ తేదీ లోపు మండలాల వారీగా నిరక్ష్యరాస్యుల వివరాల సేకరణ,మాస్టర్ ట్రైనర్ ఎంపిక, సంబంధిత సర్వే ను నాణ్యత తో పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 2024 -25 సంవత్సరానికి 9078 మందిని అక్షరాస్యులుగా చేసేందుకు లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు ఎంపీడీఓ అధ్యక్షతన సంబంధిత మండల శాఖల అధికారులతో మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. నిరక్షరాస్యులకు బోధించేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద టీచర్లను గుర్తించాలని,తరగతుల నిర్వ హణకు పాఠశాలల్లో, ప్రభుత్వ, కమ్యూనిటీ కార్యాలయాల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో అనుకూలమైన ప్రాంతాలను, డిజిటల్ కంటెంట్‌తో బోధించేందుకు కంప్యూటర్ టీవీలున్న గదులను గుర్తించాలన్నారు. . మూడేళ్ల పాటు జరిగే కార్యక్రమంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డిఆర్డీఏ, ఐసిడిఎస్, విద్యాశాఖ,పంచాయత్ రాజ్ శాఖ లు సమన్వయంతో ఉల్లాస్ కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వ హించాలని తెలిపారు. ఈ సమావేశం లో జడ్పీ సీఈఓ రవి కుమార్ నాయుడు, వయోజన విద్యాశాఖ ఏడి నాగేశ్వర రెడ్డి, డిఎల్‌డిఓ రవికుమార్, డిపిఓ పార్వతి, ఐసిడి ఎస్‌పిడి హైమావతి, ఏపీఓ రవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటా..

- టీడీపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి
- పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్






**చిత్తూరు- సూర్య వాస్తవం:**
పూతలపట్టు నియోజకవర్గం ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీరుస్తూ, ప్రజల కష్టాల్లో తోడు ఉండే ఎమ్మెల్యేగా ఉంటానని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అధ్యక్షతన చేత నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ విధానంపై నాయకులకు సలహాలు, సూచనలు చేయడంతో పాటుగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ప్రసంగిస్తూ... పూతలపట్టు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను విజయవంతం చేయాలని, ఈ నెల 26వ తారీఖు నుండి మొదలు కానున్న టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియను నాయకులు, కార్యకర్తలు భాధ్యతగా నిర్వర్తించాలన్నారు. ప్రతి మండలంలో 15 వేల మందికి తక్కువ లేకుండా సభ్యత్వం చేయాలన్నారు. దీని ద్వారా పార్టీ సంక్షేమ పథకాలు బలపడతాయన్నారు. పార్టీ సభ్యత్వం నమోదు విషయంలో ఎవరూ నిర్లక్ష్యం వహించొద్దని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఒక సంస్కారమని తెలియజేశారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలు మెచ్చిన ఎమ్మెల్యేగా ఉంటానని ఆయన అన్నారు. ఏ సమయంలో గానీ, ఏ సందర్భంలో గానీ మేం గెలిపించిన ఎమ్మెల్యే మాకు అందుబాటులో లేరనే పేరు తెచ్చుకోకుండా బతుకుతాన్నారు. ఏ కష్టం వచ్చినా నేరుగా ప్రజలు తమ కష్టాన్ని తనకు తెలియజేయవచ్చని, ప్రతి ఇంట్లో ఒకడిగా ఎమ్మెల్యే హోదాలో హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవసరం అయ్యే సహాయ సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఎలాంటి అల మరికలు లేకుండా మీ కష్టాన్ని నాకు తెలియ జేయవచ్చని, మీరందరూ కష్ట పడితేనే నేను ఎమ్మెల్యేగా గెలిచానని, ప్రజలకు నాకు మధ్య ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రవర్తిస్తానని, ప్రజల కష్టంలో నేను తోడుగా నిలుస్తానని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ హామీ ఇచ్చారు.

# సదరం క్యాంపు ఏర్పాటు హర్షణీయం

- మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య



**తంబళ్లపల్లె - సూర్య వాస్తవం** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత కొన్నాళ్లుగా సదరం క్యాంపు నిలిచిపోయింది. దీంతో జిల్లా సరిహద్దులోని తంబళ్లపల్లె సిహెచ్ సి పరిధిలో వందలాది మంది సదరం క్యాంపు కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూశారు. ఈ సమస్యపై మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నత వైద్యాధికారులు, అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం సదరం క్యాంప్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మంగళవారం తంబళ్లపల్లె సిహెచ్ సి లో క్యాంపు నిర్వహణకు ఆర్థోపెడిక్ జ్ఞానేశ్వర్ రాకతో స్థానిక రోగులు హర్షం వ్యక్తం చేస్తూ మెడికల్ ఆఫీసర్ కృషిని కొనియాడారు. ఉదయం డాక్టర్ జ్ఞానేశ్వర్ సుమారు 20 మంది రోగులను పరీక్షించి వారికి సంబంధిత వ్యాధులకు చెందిన సర్టిఫికెట్ల మంజూరుకు సహకరిస్తా నని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు, టిడిపి నాయకులు, సదరం క్యాంప్ రోగులు పాల్గొన్నారు.

# ప్రజల సేవలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్



**చిత్తూరు- సూర్యా వాస్తవం :** ఎలక్షన్స్ ముందు, ఎలక్షన్స్‌కి తరువాత , ఒకే మాట , ఒకే బాట చిత్తూరు ముద్దు బిడ్డ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. చిత్తూరు నియోజకవర్గ శాసన సభ సభ్యులు , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చిత్తూరు నగరంలో జనంలో జీజేయం కార్యక్రమం చేపట్టారు. వర్షాకాలం.. నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా చిత్తూరు నగరంలోని నీవా నది పరివాహక ప్రాంతాల్లో చేపడుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. నీవా నది పరివాహక లోతట్టు ప్రాంతాలైన 22వ వార్డు తేనెబండ బ్రిడ్జ్, ఓల్డ్ ప్రశాంత్ నగర్, 44వ వార్డు వీరభద్ర కాలనీ, 40, 41, 45, 48వ వార్డుల సమీపాన గల లిల్లి బ్రిడ్జి మరియు 4వ వార్డులో గల కట్టమంచి ఓల్డ్ బ్రిడ్జి వద్ద పర్యటించారు. ఉదయం నుండి ఆ ప్రాంతాల్లో అధికారులు మరియు జనాలతో కలిసి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో వచ్చే వరదల కారణంగా ముంపునకు గురయ్యే అవకాశం ఉన్నందున.. నీవా నదిలో నీటి ప్రవాహానికి వీలుగా యుద్ధ ప్రాతిపదికన పూడిక తీత పనులను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదలు నియంత్రణకు అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంబంధిత అధికారులు, ఉమ్మడి పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న తాగునీటి ట్యాంకు కూల్చివేత



**పాలసముద్రం- సూర్య వాస్తవం :** మండలలో ఆముదల పంచాయతీ రేణుకాపురం ఏఎడబ్ల్యు గ్రామంలో పాత వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. గ్రామంలోని ఏఎడబ్ల్యు కాలనీకి నేటికి కూడా ఆ వాటర్ ట్యాంక్ నుండే తాగునీటి సరఫరా జరుగుతుంది.వాటర్ ట్యాంక్ పై పెచ్చులూడి ట్యాంక్ అడుగు భాగంలో పడుతున్నా కూడా సంబంధిత అధికారులు పట్టించు కోకపోవడంతో గ్రామస్తులు సర్పంచ్ అనురేఖ మడివాడన్ ను గ్రామస్తులు, ఆశ్రయించడంతో సర్పంచ్ స్పందించి ఈ సమస్యను ఎంపీపీ శ్యామల శివప్రకాష్ రాజు దృష్టికి తీసుకెళ్లి తెలపడంతో ఎంపీపీ ముందున్న ఇంచార్జ్ ఎంపీడీవో విద్యావతికి ఆదేశాలు జారీ చేశారు. ముందున్న ఎంపీడీవో విద్యావతి స్పందించి నిధుల ఎమి లేను వల్లన పనులు ఆలస్యం చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ కు తెలపడంతో. వెంటనే సర్పంచ్ గ్రామస్తుల కోసం ప్రస్తుతానికి తన సొంత నిధులతో పనులు చేపడతామని తెలపడంతో ఆమె సరే అనడంతో సోమవారం నాడు సర్పంచ్ సొంత నిధులతో ఈఓఆర్డి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆ ట్యాంక్ ను జెసిబి సహాయంతో కూల్చి వేయడం జరిగింది.అనంతరం సర్పంచ్ గ్రామస్తులకు తాగు నీటి కోసం అదే బోరును వీధులలో డైరెక్ట్ పైపులైన్లు కనెక్షన్ వేసి తాగునీటి సమస్యను పరిష్క రించారు. ఇందుకు గ్రామస్తులు తమ సమస్య పరిష్కరించినందుకు సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన ఎంపీడీవోని కలిసిన టీడీపీ నాయకులు



**పాలసముద్రం - సూర్య వాస్తవం :** మండలంలో ఎంపీడీవోగా ఇటీవల నూతనంగా నియమితులైన మహేష్ రెడ్డిని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఎంపిడిఓకి శుభా కాంక్షలు తెలిపారు.మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందించాలన్నారు.తెలుగు దేశం పార్టీ అన్నిటికీ సహకరిస్తామని.ప్రభుత్వ లక్ష్యాలను అందరు కలిసి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువత కార్యవర్గ కార్యదర్శి తంగరాజు , మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాంబశివన్, మండల ఐటిడిపి అధ్యక్షుడు నాగరాజు , మండల మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి , సుధాకర్ బాబు పాండువేలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామసభకు విశేష స్పందన




**బి.కొత్తకోట- సూర్య వాస్తవం :** బి.కొత్తకోట మండలం కోటావూరులో మంగళవారం జరిగిన రెవెన్యూ గ్రామసభ కు స్థానిక ప్రజలు, రైతులు, కక్షిదారులనుండి విశేష స్పందన లభించింది. ఉదయం కోటావూరు లో ఇంచార్జ్ తాసిల్దార్ ముహమ్మద్ అన్సారీ తో పాటు రెవిన్యూ అధికారి యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో స్థానిక రైతులు గతంలో నిర్వహించిన భూరీ సర్వేలో జరిగిన అవకత వకలు, పొరపాట్లు పై అధికారులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా స్థానికంగా గల భూవివాదాలు, భూ సరిహద్దుల సమస్యలు, ఇంకా పలు సమస్యలపై రైతులు, కక్షిదారుల నుండి సమస్యలు రాగా వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి తహసీల్దార్ సంబంధిత రెవెన్యూ అధికారులు, వీఆర్వోలను ఆదేశించారు. మరికొన్ని సమస్యలను అక్కడికక్కడే రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం తో స్థానిక ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ రెవెన్యూ గ్రామసభలో రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## వరద పరిస్థితిపై అనునిత్యం మానిటరింగ్ : కలెక్టర్



**రాప్తాడు-సూర్య వాస్తవం:** జిల్లాలో వరద పరిస్థితి, పునరావాస కేంద్రాల ఏర్పాటు, వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అనునిత్యం మానిటరింగ్ చేస్తున్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ కి చేరుకుని ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు పైనుంచి పెద్దఎత్తున వరద రావడంతో అనంతపురం అర్బన్, రూరల్, రాప్తాడు, ఆత్మకూరు, ఉప్పరపల్లి, జగనన్న కాలనీ, ఆటోనగర్, విన్సెంట్ డీ పాల్ స్కూల్, పండమేరు వంక పరిధిలోని ప్రాంతాల్లో వరద నీరు చేయడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జాయింట్ కలెక్టర్, డీఎంహెచ్ఓ, ఆర్డీఓ, ఉద్యాన శాఖ ఇతర శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చి పంపించారు. అనంతపురం జిల్లాలో ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతం వరకు వెళ్తుందనే అంశంపై మ్యాప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తూ వివరాలను మైనర్ ఇరిగేషన్ అధికారుల నుంచి తెలుసుకుని పలు సూచనలను జారీ చేశారు. ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే వరద పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ రిక్వెస్ట్ చేయడంతో కర్నూలు నుంచి రెండు ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అనంతపురంకు చేరుకున్నాయని తెలిపారు. ఉద్యాన పంటల నష్టాల వివరాల నివేదికను తెప్పించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహా రావుని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, డిటిసి వీర్రాజు, సిపిఓ అశోక్ కుమార్, డిపిఎం ఆనంద్, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మప్ప, డిఎంహెచ్ఓ డా. ఈబి. దేవి, వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ తేజోష్ణని కలసిన జనసేన పార్టీ నాయకులు



**పామిడి -సూర్య వాస్తవం:** పామిడి మండలంలో నూతనంగా వచ్చిన ఎంపీడీఓ ని మర్యాదపూర్వకంగా కలిసి పామిడి పట్టణంలో అన్ని కాలనీలలో పేరుకుపోయిన ప్లాస్టిక్ ను నియంత్రించాలని అలాగే రోడ్ల, డ్రైనేజీ కాలువలలో ఉన్నటువంటి చెత్తను తీయించే విధంగా వివిధ సమస్యలపై ఎంపీడీవో తేజోష్ణ గారితో చర్చించడం జరిగినది వాటికి సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామనితెలియజేసారు.. ఈ కార్యక్రమం లో జనసేనపార్టీ నాయకులు , కొట్టాల సూర్యనారాయణ, వడ్డే రాము, నక్కల రామాంజనేయులు, వీర ప్రతాప్, నాగేంద్ర, రాజు, నాగరాజు, కొట్టాల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జాయింట్ కలెక్టర్



**రాప్తాడు-సూర్య వాస్తవం:** భారీ వర్షం కురిసిన దృష్ట్యా వరద ప్రభావిత ప్రాంతాల్లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పర్యటించారు. మంగళవారం రాప్తాడు మండలంలోని ఎం. బండమీదపల్లి, రాప్తాడు, రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి, జగనన్న కాలనీ, ఆటోనగర్, విన్సెంట్ డీ పాల్ స్కూల్ తదితర ప్రాంతాల్లో జాయింట్ కలెక్టర్ ఇతర శాఖల అధికారులతో కలిసి ప్రకటించారు. ఈ సంధర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి అన్నారు. వారికి అవసరమైన ఆహార పొట్లాలను, నిత్యవసర వస్తువులు అందజేసేందుకు చర్యలు తీసు కోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి అని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రం ప్రారంభం



**పామిడి -సూర్య వాస్తవం :** పామిడిలో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఫ్యూస్ ఆఫ్ కాల్ ఆఫీసు నేడు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ప్రారంభించామని జూనియర్ అకౌంట్ ఆఫీసర్ విన్సెంట్ కుమార్ తెలిపారు. పామిడి గ్రామ పంచాయతీ ఈఓ గోపాల్, విద్యుత్ శాఖ మండల అసిస్టెంట్ ఇంజినీర్ మధుసూదన రావు సహకారంతో ప్రారంభించామని తెలిపారు. బిల్లులు మండలంలోని రైతులు కూడా చెల్లించవచ్చని తెలిపారు.

# అధైర్యపడకండి.. ఆదుకుంటాం : ఎమ్మెల్యే సునీత



**రాప్తాడు-సూర్య వాస్తవం:** అనుకోకుండా వచ్చిన భారీ వర్షం మిగిల్చిన నష్టం అంతా ఇంతా కాదని, రైతుల కష్టం చూస్తే కన్నీరు వస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు రాప్తాడు, రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. చాలా చోట్ల చెక్ డ్యాములు, కల్వర్టులు తెగిపోయాయి. దీంతో ఈ నీరంతా పంట పొలాలు, రోడ్లలో పొంగిపొర్లింది. వేలాది ఎకరాల్లో వరి, వేరుశనగ, టమోటా, ద్రాక్ష వంటి పంటలకు నష్టం వాటిల్లింది. ఎమ్మెల్యే పరిటాల సునీత ఉదయం నుంచి సహాయక చర్యలను పర్యవేక్షించారు. వెంకటాపురం నుంచి బయట ప్రాంతాలకు వచ్చేందుకు ఉన్న మూడు రహదారుల్లో పెద్ద ఎత్తున వరద నీరు ఉండటంతో బయటికి రాలేకపోయారు. వరద ప్రవాహం కాస్త తగ్గిన తర్వాత పరిటాల సునీత వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అలుపెరగకుండా అన్ని ప్రాంతాల్లో పర్యటించారు. రైతులతో మాట్లాడి పంట నష్టం ఆస్తి నష్టం పై ఆరా తీశారు. ముందుగా రామగిరి మండలం, పోలేపల్లి, అక్కంపల్లి, కుంటిమద్ది, శ్రీహరిపురం గ్రామాల పరిధిలో భారీ వర్షాలకు దెబ్బతిన్న వేరుశెనగ, వరి పంటలను పరిశీలించారు. బాధితులతో వివరాలడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి పంట నష్టం వివరాలు తీసుకెళ్లారు. రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం



కనగానపల్లి మండలం దాదులూరు గ్రామ సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును పరిశీలించారు. దాదులూరు పోతలయ్య స్వామి ఆలయంలోకి కూడా పెద్ద ఎత్తున నీరు చేరడంతో ఆ ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. మామిళ్లపల్లి నుంచి కనగానపల్లికి వెళ్లు రహదారిలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో బోల్తా పడిన టమోటా వాహనాన్ని పరిశీలించి ఎవరికైనా ఏమైనా జరిగిందా అంటూ ఆరా తీశారు. కనగానపల్లి చెరువు తెగిపోవడంతో.. పెద్ద ఎత్తున వరి పంట నీట మునిగింది. చెరువుతోపాటు పంట నష్టపోయిన ప్రాంతాన్ని సునీత పరిశీలించారు. ఈ సంధర్భంగా జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుతో ఫోన్ లో మాట్లాడి చెరువు మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే జలవనరుల శాఖ అధికారులతో మాట్లాడి మరమ్మతులకు ఆదేశాలిచ్చారు. ఆ తర్వాత రాప్తాడు మండలం ప్రసన్నయపల్లి పంచాయతీ పరిధిలోని పండమేరు వాగు ఉధృతికి నీట మునిగిన కళాకారుల కాలనీ, జగనన్న కాలనీ, సద్గురు కాలనీలలో జిల్లా జాయింట్ కలెక్టర్, అధికారులతో కలిసి పరిటించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ అనుకోకుండా వచ్చిన వర్షాల కారణంగా భారీ నష్టం వాటిల్లిందని కచ్చితంగా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తామన్నారు. అధికారులు అంతా క్షేత్రస్థాయికి వెళ్లి పంట నష్టం అలాగే ఆస్తి, పశు నష్టాన్ని అంచనా వేయాలన్నారు. ఇప్పటికే జరిగిన నష్టాన్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచి అధికారులంతా క్షేత్రస్థాయిలోనే ఉండి బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారన్నారు. అక్కడ వారికి అవసరమైన ఆహారం కూడా అందుబాటులో ఉంచారని వివరించారు. కాలువలు, చెరువులు మరమ్మతులు చేయకపోవడం వలన అలాగే వాటిల్లో పిచ్చి మొక్కలు పెరిగి నీటి ప్రవాహాలకు అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. కచ్చితంగా ఈ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు.





## మోకాలి లోతు వరదనీటిలో పరిటాల శ్రీరామ్

**రాప్తాడు-సూర్య వాస్తవం:** భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదల్లో ప్రజల ఇబ్బందులను తెలుసుకునేందుకు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ మోకాలి లోతు నీటిలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. మంగళవారం రాప్తాడు పంచాయితీలోని కళాకారుల కాలనీ, పంగల్ రోడ్డు దగ్గర ఉన్న విన్సెంట్ స్కూలు మరియు వృద్ధాశ్రమం, రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి పంచాయతీలో నీట మునిగిన కాలనీలను జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మ జిల్లా ఎస్పీ జగదీష్, తహసీల్దార్ విజయ్ కుమారి, ఎంపీడీవో విజయలక్ష్మి సిఐ శ్రీహర్షతో కలసి పరిశీలించారు. ఈ సంధర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండి పండ మేరు వంక పొంగి పొర్లుతుండటంతో లోతట్టు ప్రాంతాల్లోకి పెద్ద ఎత్తున వరద నీరు చేరిందన్నారు. అనుకోకుండా భారీ వర్షం కురవడం వలన ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వరదనీటిలో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుందన్నారు. అధికారులు తెల్ల వారుజాము నుంచే సహాయక చర్యల్లో ఉన్నారన్నారు. పునరావాస కేంద్రాలు కూడా ఏర్పాటుచేసి వరద బాధితులకు అల్పాహారం భోజనం అందిస్తున్నామని వివరించారు. మొత్తం వరద నీరు చేరడంతో ఆ నీటిలోనే వెళ్తూ శ్రీరామ్ బాధితులను పరామర్శించారు. సహాయక చర్యలను పరిశీలిస్తూ బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఓ గంగావతి



**నార్పల- సూర్య వాస్తవం :** మండల పరిధిలోని కేశేపల్లి సచివాల యం పరిధిలో జరుగుతున్న ప్రత్యేక ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను మంగళ వారం ఎంపీడీఓ గంగావతి, ఈఓఆర్డి శైలజ రాణి పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ దేవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు ఎవరైనా ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు ఏమైనా సవరణ ఉంటే తగిన ఆధారాలతో మార్పులు చేర్పులు చేసుకోవచ్చన్నారు. ఈ ప్రత్యేక ఆధార్ స్పెషల్ 25వ తేదీ వరకు సాగుతుందన్నారు. 23వ తేదీ చామలూరు 24 నడిమి దొడ్డి 25 నాయన పల్లి గ్రామ సచివాలయాల ఆవరణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల ప్రజలు ఈ ఆధార్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మరమ్మతులకు గురైన విద్యుత్ నియంత్రిక



**నల్లచెరువు- సూర్య వాస్తవం:** మండల కేంద్రంలో పలు ప్రాంతాలలో ప్రజలు నిత్యం విద్యుత్ కోతలతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని బురుజు గంగమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రిక నిత్యం మరమ్మతులకు గురవుతోంది. ఈ విద్యుత్ నియంత్రిక నుండి మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో, పాటు రైల్వే గేట్ అవతలి ప్రాంతంలోని ఇళ్లకు విద్యుత్ సరఫరా అవుతుంది. దీని కారణంగా ఆ విద్యుత్ నియంతికకు సామర్థ్యం సరిపోకపోవడంతో నిత్యం ఫీజులు ఎగిరి పోతుండడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోంది. వర్షాకాలంలో రాత్రి సమయాల్లో దీని కారణంగా విద్యుత్ కోతలు పెరిగిపోతుండడంతో ఆ విద్యుత్ నియంత్రణ నుండి విద్యుత్ సరఫరా అయ్యే కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పలుమార్లు మండల ప్రజలు విద్యుత్ అధికారులకు తెలియ పరచినప్పటికీ ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి విద్యుత్ కోతల సమస్యను పరి ష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో మహబూబ్ సుభాని జండా కట్ట ప్రారంభం

**- పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌసే పాక్ గార్వి కార్యక్రమం...**
**- ముఖ్య అతిథులుగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ**



**రాయదుర్గం - సూర్య వాస్తవం :** రాయదుర్గం పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మహబూబ్ సుభాని జండా కట్ట వద్ద గౌసేపాక్ గర్వి కార్యక్రమాన్నిరాయదుర్గం సిఐలు జయ నాయక్, వెంకట రమణ, ఎస్సైలు బాలరాజు, వలి భాష రిటైర్డ్ ఎస్సై హైదర్ వలీ, తాసిల్దార్ నాగరాజు, అడ్వకేట్ అబ్దుల్ వహాబ్, టిడిపి సీనియర్ లీడర్ కనేకల్ ఫక్రుద్దీన్, వీరి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని, మహబూబ్ సుభాని జెండా, వద్ద గౌసే పాక్ గార్వి కార్య క్రమాన్ని పోలీసులు అధికారులు ప్రజలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు మాట్లాడుతూ మహబూబ్ సుభాని గౌస్ శాఖ గారి గర్వి కార్యక్రమం జరుపుకోవడం, ఈ అవకాశం నాకు కల్పించడం, నా నా అదృష్టంగా భావిస్తున్నాను. ప్రతి ఒక్కరూ మహబూబ్ సుభాని కుదిపే రబ్బాని సాహే జిలాని రహంతుల్లా అడుగుజాడలలో నడిచి, మహమ్మద్ ప్రవర్త సల్లలాహు అల్లహీమ్ సలాం చూపిన మార్గంలో ప్రతి మానవుడు జీవించాలని ఆయన అన్నారు. అన్ని మతాలు మనవే అని, భావించి ప్రతి ఒక్కరూ తన మతాన్ని గౌరవించి సోదర భావంతో భగవంతుని వైపు నడవాలని, అజ్ఞానాన్ని వీడి సన్మార్గంలో చేరి ధర్మాన్ని కాపాడాలని ప్రజలకు, అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో ఎంఐఎం శర్మాస్, కౌన్సిలర్ ఫక్రుద్దీన్, రహంతుల్లా, పాత్రికేయులు యాప్రల్ కాజా, గౌని ఉపేందర్రెడ్డి నారాయణస్వామి నిజాముద్దీన్, దేవసముద్రం కలందర్ సిద్ధిక్, పసుపులేటి నాగరాజు, పోలీస్ సిబ్బంది ప్రజలు, ప్రజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ షెడ్ పథకంలో జాతీయ గుర్తింపు



**రాప్తాడు-సూర్యవాస్తవం:** అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని హంపాపురం వాటరషెడ్ ఉత్తమ గ్రామంగా ఎన్నిక అయిన సంధర్భంగా మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి. ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డును అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. సుధాకర్ రెడ్డి, హంపాపురం సర్పంచ్ జి. లక్ష్మీదేవి అందుకున్నారు హంపాపురం గ్రామ పంచాయతీకి 2022-23 సంవత్సరానికి వాటర్ షెడ్ ప్రాజెక్టు మంజూరు చేశారు. రూ. 3.74 కోట్ల నిధులతో 78 పనులు పూర్తి చేశారు. ఇక్కడ తక్కువ వర్షపాతం కారణంగా భూగర్భజలాలు 31 మీటర్ల లోతులో ఉండేవి. వాటర్ షెడ్ ప్రాజెక్టు నిర్మాణం తరువాత భూగర్భజలాలు పెరి గాయి. 20 అడుగులలోనే నీళ్లు పడుతు న్నాయి. దీంతో గ్రామంలో తాగు, సాగునీటి కొరత తీరింది. దీంతో బోరు బావుల కింద సాగు పంటల సాగు పెరిగింది. కొండలలో ఖండిత కందకం ఒకటి, చిన్న ఊటకుంట ఒకటి, ప్రహరి కందకం ఒకటి, చేపల గుంతలు 3 అమృత్ సరోవర్ 4 సామూహిక నీటి నిల్వ గుంతలు 5 సేద్యపు కుంటలు 8 డగౌట్ పాండ్లు 9 నీటి నిల్వ గేబియన్ల మరమ్మతు పనులు 15 పైకప్పు నీటి ఇంకుడు గుంతలు 30 ఒక చెక్ డ్యాము పూడిక తీత తొలగింపు, ఇలా మొత్తం 78 పనులు చేపట్టారు. దీంతో గ్రామంలో జలవనరులు సమృద్ధిగా పెరిగాయి. గ్రామంలోని రైతులకు ప్రజలకు అవసరమైన నీరు అందుబాటులో ఉంది.

# రోడు ప్రమాదాల నివారణకు చర్యలు

- బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు
- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున గుప్తా



**నంద్యాల- సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసులు అన్నీ పోలీసు స్టేషన్‌ల పరిదిలో అవగాహన కార్యక్రమాలు ,ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలలో భాగంగా స్పీడ్ బ్రేకర్స్ ,ప్రమాద సూచికలు ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శాంతిరామ్ కాలేజీ వద్ద రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాని సందర్శించి నివారణ చర్యలలో బాగంగా టోల్ ప్లాజా అధికారుల సహాయంతో నాలుగు స్పీడ్ బ్రేకర్లు వేయడం, తదుపరి ప్రమాదాలు జరగకుండా, వాహనాల వేగాన్ని తగ్గించడానికి ఆ ప్రాంతాన్ని సర్వే చేయడం జరిగింది. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా రోడ్డు భద్రత నిభందనలు పాటించక ఎక్కువగా వాహనదారులు ,ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతూ ఎక్కువ ప్రాణా నష్టం, గాయాల పాలౌతున్నారని,నంద్యాల టౌన్ రహదారులు పై రహదారి ప్రమాదాల నివారణ కొరకు బ్లాక్ స్పాట్లను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రమాద సూచికలను ఏర్పాటు చేయడం జరిగిందని రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. కావున ప్రజలు రోడ్డు భద్రత ,నిభందలు పాటించాలని, క్రాస్ రోడ్డుల వద్ద ప్రజలకు అవగాహన కొరకు ఏర్పాటు చేసిన సిగ్నల్ బోర్డ్ లను, స్పీడ్ బ్రేకర్స్ ను గమనించాలని, రహదారి ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవటం వలన ప్రాణాలు కోల్పోతున్నారని, కావున ప్రతి ఒక్కరూ హెల్మెట్లు, సీట్ బెల్ట్ ,రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ప్రమాద సమయాలలో ప్రాణాపాయం జరగ కుండా కాపాడు కోగలుగుతారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయడం, డ్రైవర్ కు ఇరు ప్రక్కన ప్రయాణికులను కూర్చో బెట్టుకుని ఆటో డ్రైవ్ చేయడం వలన ప్రమాదాలు జరుగుతున్నా యని, కావున ప్రజలు ఒకే ఆటోలో ఎక్కువమంది ప్రయాణించడం మానుకోవాలని, డ్రైవర్ కు ఇరుపక్కల కూర్చుని ప్రయాణించడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రహించి ప్రయాణం చేయాలని తెలియ జేశారు. ట్రాఫిక్ నియమని నిబంధనలు గురించి విద్యార్థి దశ నుండి అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో స్కూలలో కాలేజీలలో రహదారి ప్రమాదాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలియజేశారు. రహదారి ప్రమా దాలు ఎక్కువగా మానవ తప్పిదములు జరగటం వలన మరణాలు అంగవైకల్యాలు సంభవిస్తున్నాయని కావున ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం వద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేశారు.

# మెరుగైన జీవనవిధాన సాధనే మజ్దూర్ యూనియన్ ధ్యేయం



**నంద్యాల- సూర్య వాస్తవం ప్రతినిధి:** గత వంద సంవత్సరాలుగా కార్మికుల శ్రేయషు కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న అల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్‌లో 58 సం. లుగా అంతర్భాగమైన దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ముఖ్య కార్యదర్శి కామ్రేడ్ చెయ్యి హెచ్ శంకర్రావు పిలుపునిచ్చారు. భారతీయ రైల్వేలలో యూనియన్ గుర్తింపు కొరకు డిసెంబరు నాలుగు ఆరు తేదీలలో రైల్వే బోర్డు నిర్వహిస్తున్న ఎన్నికల దృష్ట్యా మజూర్ యూనియన్ నాయకులు నేడు నంద్యాల సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ శంకర్రావు ఆవేశపూరిత ప్రసంగం ఉత్తేజంగా ఉండి అందరిని ఆకట్టుకుంది. బ్రిటిష్ వారి కాలంలోనే స్త్రీ పురుష ఉద్యోగులకు సమాన వేతన స్థాయి కల్పించడం, యుద్ధ సమయంలో ప్రత్యేక అలవంసును సాధించడం, ఎంతో ముఖ్యమైన ఉద్యోగుల బోనస్ సాధించడం, కార్మికులకు నియమిత పని గంటలు వారాంతపు సెలవులను తదితర విజయాలను సాధించిన బజార్ యూనియన్ సేవలు గుర్తించి మరొకసారి అవకాశం కల్పించాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.ఎన్నో పోరాటాలు చేసాం మరెన్నో పోరాటాలు చేయబోతున్నాం కార్మిక కర్షకుల జీవితాలలో వెలుగు నింపాలనదే మజ్దూర్ యూనియన్ నిజమైన కల అని ఉత్తేజ పూరితంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జోనల్ ప్రధాన కార్యదర్శి శంకర్రావు తో పాటు గుంటూరు డివిజనల్ కార్యదర్శి ఎంవీ ప్రసాద్ అదనపు డివిజన్ కార్యదర్సులు అబ్దుల్ హక్, శివ కోటేశ్వరరావు, కరుణశ్రీ, నంద్యాల బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, కిరణ్ కుమార్, రన్నింగ్ బ్రాంచి కార్యదర్శి వై రాజు, ఇతర ప్రధాన నాయకులు వరప్రసాద్, నాగరాజు రామచంద్రుడు బ్రహ్మం సంజీవ రాయుడు, కమర్షియల్ అధికారి రవి ప్రకాష్, నాగార్జున వెంకటేశ్వరరావు, పెద్ద సంఖ్యలో రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

# చేతి వృత్తిదారులకు 50శాతం సబ్సిడీతో రుణాలివ్వాలి

- ఆంధ్రప్రదేశ్ చేతివృత్తుదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్




**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** రాష్ట్ర జనాభాల 30 శాతం ఉన్న చేతి వృత్తిదారులకుబీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఐదు లక్షల రూపాయలు తగ్గకుండా 50శాతం సబ్సిడీతో సొంత పూచికత్తుపై రుణాలు ఇవ్వాలని. 50 సంవత్సరాలు నిండిన చేతివృత్తి దారులకు పేదల పెన్షన్ పథకంద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తుదారులకు రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించి ఉప ప్రణాళిక ద్వారా నిధులు ఖర్చు చేయాలని డిమాండ్ తో ఆంధ్ర ప్రదేశ్ చేతివృత్తిదారుల సమాఖ్య నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా బీసీ సహకార కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం సూపర్డెంట్. గోవర్ధన్ గారికి డిమాండ్స్ కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తుదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా సమితి సభ్యులు కే రంగస్వామి కే రాఘవేంద్ర. బాల నరసింహులు తెలిపారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర జనాభాలో 30 శాతం ఉన్న 28 రకాల పైగా ప్రజలు ఎంతో నైపుణ్యంతో సమాజానికి తమ చేతి వృత్తులతో పనులు చేసుకుంటూ జీవితం గడుపు తున్నారని సేవల అందిస్తున్నప్పటికీ ఆర్థికంగా అని ఇబ్బందులు ఎదు ర్కొంటున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైయస్సార్ పి ప్రభుత్వంలో చేతి వృత్తి పనులకు తగిన సహాయం చేస్తామని గొప్పలు చెబుతూ 56 కార్పొరేషన్ చైర్మన్ లను నియమించి ఒక్క రూపాయి కూడా చేతివృత్తుల దారులకు నిధులు కేటాయించక పోవడం దారుణమని అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ వాగ్దానంతో పేదలను చేతి వృత్తి దారులకు ఆదుకుంటామని నాలునెలలు గడుస్తున్నప్పటికీ ఏమాత్రం కార్యాచరణ అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వము చేతి వృత్తుదారుల ఆదు కునేందుకు పై డిమాండ్లను అమలు చేయాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తుదారుల సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్మించేందుకు సన్నద్ధమవుతున్నామని పై నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా నాయకులు ఎం వెంకటేశ్వర్లు పి. నాగరాజు. ఎం బాలకృష్ణ ఎం శ్రీకాంత్.పి రంగస్వామి ఎం వెంకటేశ్వర్లు ఎం. సుబ్బరాయుడు. బి. పవన్ కుమార్. నరసింహం. సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల భవనం పెచ్చులూడి ఇద్దరు విద్యార్థులకు గాయాలు




**ఆళ్లగడ్డ - సూర్య వాస్తవం :** ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం భవనం పైకప్పు పెచ్చులూడి విద్యార్థినిపై పడ్డ సంఘటనలో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. ఇంటర్ సెకండియర్ చదువుతున్న శ్వేత అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడ్డారు. ఉదయం విద్యార్థులు స్టడీ అవర్లో ఉండగా భవనం పైకప్పు పెచ్చులూడి పడడంతో ఇద్దరు విద్యార్థుల్లో ఒకరు స్వల్పంగా గాయపడగా మరొక విద్యార్థిశ్వేత తీవ్రంగా గాయపడింది. క్లాస్ రూమ్ లో దాదాపు 30 మంది విద్యార్థులు ఉండడంతో భయాందోళనలతో బయటికి పరుగులు తీశారు. విద్యార్థులు కళాశాల సిబ్బంది విద్యార్థినిని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

# జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు పేరు తీసుకురావాలి

- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్




**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** గత రెండు రోజులుగా నంద్యాల పట్టణంలో స్థానిక పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న అండర్ 17 బాల,బాలికల రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ క్రీడలు నేటితో విజయవంతంగా ముగిసాయి ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , గురురాజ బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరక్టర్ మౌలాలి రెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గౌరవాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ రామాంజనేయులు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబు, సీనియర్ రిపోర్టర్, కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, హుస్సేన్, రగ్బీ సౌత్ ఇండియా అబ్జర్వర్ వికాస్, నోయల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా



ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఎంపికైన ఆంధ్ర ప్రదేశ్ క్రీడాకారులు జమ్మూ కాశ్మీర్లో జరిగేటటువంటి జాతీయ స్థాయి పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి- విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. అనంతరం అతిథులు ఇప్పి , షాబర్,ఫాయిల్ విభాగాల్లో టీమ్ ఈవెంట్లలో, వ్యక్తిగత ఈవెంట్లలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు మరియు మెడల్స్ అందజేశారు. జాతీయస్థాయిలో మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని క్రీడాకారులను కోరారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడల విజయవంతానికి సహకరించిన, రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారికి, జిల్లా విద్యాశాఖ వారికి, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ వారికి, మున్సిపాలిటీ వారికి, పోలీసు శాఖ వారికి, ఆరోగ్య సిబ్బందికి,ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా, వ్యాయామ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్టేట్ అబ్జర్వర్ రాఘవేంద్ర, ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ.రెడ్డి నంద్యాల జిల్లా కార్యదర్శి దండే నాగరాజు ఏ.పీ.పీ.ఈ.టి అండ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రధాన కార్యదర్శి రవికుమార్, టోర్నమెంట్ టెక్నికల్ అడ్వైజర్ విశ్వనాథ్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఫెన్సింగ్ కోచ్ లు మహేష్, లక్ష్మణ్ సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు సోలమన్, రాజశేఖర్,వెంకటేష్, సుంకన్న, నాగరాజు, ఓబులేసు, చంద్ర, విజయా మణి, కవిత, ప్రసన్న, రేణుక, శశికళ, భారతి, ఆశాజ్యోతి, రాణెమ్మ, శివమ్మ ,భూషమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పంట నష్టం



**రాప్తాడు-సూర్య వాస్తవం:** అధిక వర్షాల వలన లక్షల్లో పంట నష్టం వాటిల్లిందని హార్టికల్చర్ అధికారి రత్నకుమార్ తెలియ జేశారు. మంగళవారం హార్టికల్చర్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారి శేఖర్ రెడ్డి తాహాసీల్దారు విజయ కుమారి ఏఈఓ రంజిత మండలంలోని రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఆర్టికల్చర్ అధికారి రత్నకుమార్ తెలియజేసిన వివరాల ప్రకారం రాప్తాడు మండలంలోని గాండ్లపర్తి బండమీదపల్లి,పాలచెర్ల, బుక్కచెర్ల, ఎర్రగుంట, హంపాపురం గ్రామాలలో ద్రాక్ష అరటి టమోటా మామిడి,బత్తాయి, దానిమ్మ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మొత్తంగా 54 మంది రైతులకు చెందిన 55 హెక్టార్లలో దాదాపు రూ. 63 లక్షలు పంట నష్టం జరిగిందన్నారు.అలాగే వ్యవసాయ శాఖ ద్వారా 129 మంది రైతులకు చెందిన వరి,మొక్కజొన్న వేరుశనగ పంట పొలాల్లో దాదాపు 54 లక్షల దాకా పంట నష్టం జరిగిందని తెలియజేశారు.పంట నష్టం నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి సహాయం అందే విధంగా కృషి చేస్తామన్నారు.

# టీడీపీ సభ్యత్వం ప్రజలకు ఉపయోగకరం

- జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొల్లకుంటు అంజనప్ప




**హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఎంతోదృఢ సంకల్పంతో అమలపరుస్తున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగాఉంటుందని సభ్యత్వంపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా టిడిపి అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం టిడిపి సభ్యత్వం కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సభ్యత్వ ఇన్చార్జులు. నియోజకవర్గం టిడిపి బూత్ కన్వీనర్లు. క్లస్టర్ ఇంచార్జిలు. అనుబంధ సంఘాల సభ్యులు, టిడిపి కన్వీనర్లు, టిడిపి నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తొలత స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పిం చారు. జరిగిన కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు ఆశయానికి అనుగుణంగా. సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు. ప్రత్యేకంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనమేరకు నియోజక వర్గం లో విరివిగా సభ్య త్వ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. సాధారణ సభ్యత్వం తీసుకున్నవారు ప్రమా దంలో వికలాంగు లైన. ప్రమాదంలో మృతి చెందిన. సాధారణంగా మృతి చెందిన ఆ కుటుంబానికిటిడిపి అండగా నిలిచి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడం జరుగు తుందన్నారు. ఇందులో ప్రధానంగా సభ్యత్వం తీసుకున్న వారు ప్రమా దవశాత్తు మృతి చెందితే 5 లక్షలు. సాధారణంగా మృతి చెందితే రూ. 2లక్షలు బాధిత కుటుంబానికి అంద జేయడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన సమయానికి నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వం పూర్తి చేయాలని ఆయన కోరారు.

# చెట్లను నరుకుతున్నా పట్టించుకోని అధికారులు



**హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం:** హిందూపురం నియోజకవర్గంలో ఎక్కడపడితే అక్కడ చెట్లను ఇష్టానుసారంగా కొట్టేస్తున్నారు. అక్కడున్న మహా గొప్ప పరిస్థితి ఏంటంటే చెట్లు నరకడం తీసుకెళ్లడం అధికారులు చూస్తున్నారు కానీ పట్టించుకోవడం లేదని, చెట్లు ఉంటేనే మనకు ఆరోగ్యం సమృద్ధిగా దొరుకుతుందని, అధికారులు ఎప్పుడూ తెలుసుకుంటారో అని అక్కడున్న స్థానికులు వాపోతున్నారు.

# నూతన బస్సును ప్రారంభించిన డోన్ ఎమ్మెల్యే



**డోన్–సూర్య వాస్తవం :** నంద్యాల జిల్లా డోన్ ఆర్టీసీ డిపో నందున నూతనఆర్ టీసి బస్సును ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రయాణికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో బస్సు సర్వీసులు పెంచాలని అధికారులకు సూచిం చారు. ఈ నూతన బస్సును డోన్లో ఉదయం 5 గంటలకు బయలుదేరి వెల్దుర్తి, కర్నూలు, కోడుమూరు, మీదుగా ఆదోనికి పట్టణానికి చేరుకుంటుందని డిపో మేనేజర్ శశిభూషణ్ తెలిపారు అలాగే ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు

# పట్టణ, గ్రామ సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం



**డోన్ –సూర్య వాస్తవం:** డోన్ పట్టణంలో మంగళవారం జరిగిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన డోన్ ఎమ్మెల్యే డోన్ పట్టణంలోని ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్లో మంగళవారం ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ప్రజల నుంచి ఫిర్యాదులను తీసుకున్నారు. నియోజవర్గ గ్రామాల నుంచి రైతులు, ప్రజలు తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో డోన్ ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, ఎమ్మార్వో నాగమణి, టీడీపీ మండల నాయకులు గ్రామ నాయకులు మరియు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి 100 శాతం గృహాల నిర్మాణం పూర్తి

**- స్పెషల్ ఆఫీసర్ నాగరాజు**



**తంబళ్లపల్లె- సూర్య వాస్తవం :** తంబళ్లపల్లె మండలంలో అసంపూర్తిగా ఉన్న లేఔట్లు మరియు నిర్మాణంలో ఉన్న పక్కా గృహాలు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని స్పెషల్ ఆఫీసర్ నాగరాజు హౌసింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపేంద్ర రెడ్డితో కలసి మండలంలోని పక్కా గృహాల నిర్మాణాలపై పంచాయతీల వారీగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అడిగి తెలుసుకున్నారు. మండలంలో అసం పూర్తిగా ఉన్న పక్కా గృహాలు నిర్మాణాలకు గల సమస్యలను లబ్ధిదారుల ను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా లేఅవుట్లలో రోడ్లు సౌకర్యాలు, మురికి నీటి కాలువలు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలని సూచించారు. లబ్ధిదారుల కు స్థానికంగా గల సమస్యలపై దృష్టి సారించి పనులు వేగవంతం చేసి డిసెంబర్ 31 లోగా 100% పక్కా గృహాల నిర్మాణాలు పూర్తి కావాలని హెచ్చరించారు. ఈ సమీక్షలో ఈ ఓ ఆర్ డి దిలీప్ కుమార్ నాయక్, ఏవో థామస్ రాజా, పి ఆర్ ఏ ఈ హరినాథ్, హౌసింగ్ ఏఈ సుజాత, మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# పామిడి మండలంలో 'పొలం పిలుస్తుంది'




**పామిడి రూరల్ –సూర్య వాస్తవం :** పామిడి మండలం పరిధిలోనీ అనుంపల్లి, ఖాదర్ పేట గ్రామాల్లో పొలం పిలుస్తుంది మంగళవారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని డి. లీనా వసుంధర ముందుగా రైతులతో సభ నిర్వహించి, పంట సాగు కోత వివరాలు రైతులకు చదివి వినిపించారు. తదుపరి గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల పంటలకు నష్టం ఏమైనా, జరిగినదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఓ అర్చన,వసుంధర , ఏడిఓ శ్రీనివాసులు, ఈ కార్యక్రమం టీడీపీ సీనియర్ నాయకులు పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి, హరికృష్ణ రవి విరుపాక్షి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికగా "పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్

**- ప్రజా ఫిర్యాదులపరిష్కారంలో అలసత్వం చేయకండి**
**- 27 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్.పి వి.ఎన్.మణికంఠ చందోలు**



**చిత్తూరు– సూర్యా వాస్తవం:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్య క్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారు లను జిల్లా ఎస్.పి వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు,లి నేరుగా ఎస్.పి ని, చిత్తూరు డి.ఎస్పీ టి.సాయినాథ్ ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని ఎస్.పి అన్నారు. లిఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలనిలి సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది, అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 27 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు... చీటింగ్ – 1, కుటుంబ తగాదాలు – 5, వేదింపులు – 1, ఇంటి తగాదాలు – 3, భూ తగాదాలు – 8, డబ్బు తగాదాలు – 6, ఆస్తి తగాదాలు – 3.



# డెంగ్యూ, మలేరియా వ్యాధులపై భయం వద్దు....

**- మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్**

**రాయదుర్గం– సూర్య వాస్తవం:** డెంగ్యూ మలేరియా వ్యాధులపై భయం వీడాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయ దుర్గం పట్టణంలోని మారెమ్మ గుడి వార్డులో స్వచ్ఛ రాయదుర్గం స్వస్థ రాయదుర్గం అనే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధుల పట్ల అవగాహన, దోమల నివారణకై చర్యలు తీసుకోవాలన్నారు. మనం నివసించే పరిసర ప్రాంతాలలో శుభ్రం ఉంచుకోవడంతో పాటు, మనం నివాసంలో ఉపయోగించే వస్తువులను శుభ్రపరచాలన్నారు. నివాసం పక్కన నీళ్లలో నిలువ ఉన్న దోమల గుడ్లు, లార్వాలు పూర్తిగా నశించి పోవాలంటే మనం శుభ్రత తో పాటు పరిసరాల ప్రాంతం శు భ్రంగా ఉంచుకోవాలన్నారు. రోజుకు మూడుసార్లు చేతులను శుభ్రపరచుకొవాలని అన్నారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నందువలన పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి జ్వరం వచ్చిన, లేదా ఒళ్ళు నొప్పులు వచ్చిన సమీప ఆరోగ్య కేంద్రం నకు వెళ్లి ప్రథమ చికిత్సతో పాటు రక్త పరీక్షలు చేసుకోవాలన్నారు. మనం తాగే నీరును వడపోసి తాగడం వలన డయేరియా, టైఫాయిడ్, తదితర వ్యాధులను రాకుండా చూసుకోవచ్చు అన్నారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఆయన మహిళలకు సూచించారు ఈ కార్యక్రమంలో శాంత కుమారి, వెంకటేష్ ,శైలజ ,సునీత, సుజాత ,అరుణ ,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సుంకులమ్మ తల్లిని దర్శించుకున్న గుమ్మనూరు నారాయణ



**గుత్తి రూరల్ - సూర్య వాస్తవం :** గుత్తి మండల పరధిలోని రాజపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అంజి, ఆహ్వానం మేరకు నల్లబల్లి సుంకులమ్మ అమ్మవారి, కుంభ మహోత్సవానికి ముఖ్య అతిథిగా గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ హాజరయ్యారు. అనంతరం నల్లబల్లి సుంకులమ్మ దేవాలయం నందు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు, నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో జిల్లా అధ్యక్షులు



**గుత్తి రూరల్ - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా,గుంతకల్లు నియోజకవర్గం కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు హెచ్ఎమ్ అఖిల్ కుమారుడి వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ హాజరయ్యారు.నూతన వధూవరులను, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు.

# హోం మంత్రిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**విజయవాడ –సూర్య వాస్తవం:** విజయవాడ సచివాలయంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలుఅందించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ సందర్భంగా జాతీయ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఆర్ జె ప్రకాష్ మాదిగ రాయలసీమ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మి నారాయణ మాదిగసత్యసాయి జిల్లాఅధ్యక్షుడు గంగాద్రి మాదిగ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి గొల్లాపురం గంగాధరప్ప మాదిగ, మండల అధ్యక్షుడు కరెంట్ గోవిందు మాదిగ తదితరులు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాల అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాబ్ మేళాలో 51 మందికి ఉపాధి అవకాశం



**రాయదుర్గం - సూర్య వాస్తవం:** స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళా లో టాటా ఎలక్ట్రానిక్స్ , కోజంట్ కంపెనీ ఈ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మొత్తం 2 కంపెనీలు పాల్గొన్నారు. జాబ్ మేళాకి 65 మంది అభ్యర్థులు హాజరు కాగా అభ్యర్థులను మౌఖిక పరీక్ష ద్వారా పరీక్షలు నిర్వహించగా అందులో 51 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసులు, మెకానికల్ హెచ్ ఓ డి సోమ్లా నాయక్ గారు , సివిల్ హెడ్ రామకృష్ణారెడ్డి , ఇంగ్లీష్ అధ్యాపకురాలు షబానా గారు కంపెనీ ప్రతినిధులు మస్తాన్ , సీడ్ యాప్ కోఆర్డినేటర్ సవిత్రమ్మ , ఏపీ ఎస్ ఎస్ డి సి కోఆర్డినేటర్ రాము,తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**- సిద్దవటం ఎస్ఐ చిరంజీవి**




**సిద్దవటం - సూర్యవాస్తవం :** ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ చిరంజీవి తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటంలోని పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఆయన మాట్లాడుతూ సిద్దవటం మండల పరిదిలో ఇసుక అక్రమ రవాణా, జూదం, ఎర్రచందనం, మత్తు పదార్థాలు, అమ్మాయిలు అల్లరిపెట్టినా, మట్కా, వంటి అసాంఘీక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మండలంలోని పెన్నానదీ పరివాహక ప్రాంతాలైన వెలుగుపల్లె, జంగాలపల్లె, దేగనవాండ్లపల్లె మాచుపల్లె, ఎస్ రాజంపేట, వంతాటిపల్లె, సిద్ధవటం, ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో ముమ్మరంగా తనిఖీలు చేస్తామని ఆయన తెలిపారు.

# పట్టణ ప్రజల సౌకర్యార్థం రైతు బజార్ ప్రారంభం

**- అందుబాటు లోకి రానున్న నాణ్యమైన తాజా కూరగాయలు**
**- అధికారులతో కలసి సందర్శించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** మదనపల్లి పట్టణం, సంతబజార్ దగ్గర ఏర్పాటు చేసిన రైతు బజారు త్వరలోనే పురప్రజలకు అందుబాటులోకి రానుంది. ఇందు కోసం ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా మార్కెటింగ్ ఎ.డి.త్యాగరాజు, టమోటో మార్కెట్ యార్డ్ కార్యదర్శి అభిలాష్, మునిసిపల్ కమీషనర్ కే.ప్రమీల మరియు పార్టీ నాయకులతో కలసి సందర్శించారు.త్వరలో ప్రారంబించడానికి ముస్తాబవుతున్న పరిస్థితుల దృష్ట్యా క్షేత్రస్థాయిలో స్టాల్స్ ను పరిశీలించి సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే తగు సలహాలు సూచనలు అందించారు. అలాగే స్థానికంగా ఎవరెవరికి స్టాల్స్ కేటాయించాలో వివరాలు తెలిపారు. ముఖ్యంగా రైతు బజారులో కూరగాయలు,పండ్లు, పూలు మరియు మాంసం విక్రయించే వ్యాపారస్తులకు స్టాల్స్ కేటాయించాలన్నారు. ఇందుకు గాను మున్సిపల్ శాఖకు రూ.50 వేల డిపాజిట్, నెలకు రూ.4 వేలు అద్దె చెల్లించి షాప్ రూమ్ తీసుకోవాల్సిందిగా ప్రజలు, రైతులు, చిరు వ్యాపారులకు ఎమ్మెల్యే తెలియజేశారు.మార్కెటింగ్ ఎడి త్యాగరాజు మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు నేరుగా రైతు బజారులో వారే అమ్ముకొనే విధంగా ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగానే పోతబోలు గ్రామ పంచాయతీలో పలు పల్లెల్లో రైతులను కలుసుకున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రైతు బజారులో షాప్‌లు కేటాయించడం జరుగుతుందన్నారు. రైతులు తాము పండించిన పంటలు రైతు బజార్ కు తెచ్చుకోవడానికి రవాణా సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, ఎస్.ఏ.మస్తాన్, జి.వి.నాయుడు, బీదం గురునాథ్ యాదవ్, జేసిబీ వేణు, పసుపులేటి మోహన్, పసుపులేటి వినోద్ కుమార్, నాగార్జున బాబు, విద్యాసాగర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాలేపాడు పంచాయతీని అభివృద్ధి చేస్తా..!

**- ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** మాలేపాడు పంచాయతీని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం మాలేపాడు పంచాయతీ దొనబైలు నందు నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ప్రజల అవసరార్థం నూతనంగా వేసిన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీలకు మహర్దశను తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లెబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. అటు ఆర్థిక సంఘం నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు, పంచాయతీ నిధులతో మాలేపాడు పంచాయతీలో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మాలేపాడు పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే అధిక ప్రాధాన్యనిస్తున్నారని, తగినన్ని నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. మున్ముందు పంచాయతీని మరింత అభివృద్ధి చేయడానికి చొరవ చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదెండ్ల విద్యాసాగర్, నాగార్జున బాబు, మహేష్ నాయుడు, శివప్ప నాయుడు, బాపి నాయుడు, చెన్నయ్య, రెడ్డెప్ప రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆవేశం లేని ఆధునిక వాది విద్వాన్ విశ్వం

**- ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి**



**మైదుకూరు - సూర్య వాస్తవం:** ఆదర్శ రచయితగా, ఆధునిక కవిగా,పండితునిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, గొప్ప మానవతావాదిగా సుప్రసిద్ధులైన విద్వాన్ విశ్వం గారు ఆవేశం లేని ఆధునిక వాదిగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు విద్వాన్ విశ్వం గారి110వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కొందరి కవుల కావ్యాల్లో నడకను,మరికొందరి కవుల్లో ప్రాసను చూడవచ్చు గాని విశ్వం గారి పెన్నేటి పాటలో ఆవేదనను అర్థం చేసుకోవచ్చునని, ఆయన విరి కన్య (కావ్యం) ఆత్మసాక్షి (కవిత్వం )ప్రేమించెను (నవల)తో పాటు అనేక కావ్యాలను, వచన రచనలను మరెన్నో అనువాదాలను చేశారన్నారు . ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ విశ్వం గారు రాయలసీమ ఔన్నత్యాన్ని కీర్తిస్తూనే పెన్నా తీరం ఇసుక ఎడారి అయిందని, పీనుగలకి, నక్కలకి, గుడ్ల గూబలకి నివాసమైందని ఆవేదనే వ్యక్తం చేశారని, సీమలో నాటి పరిస్థితుల్ని పెన్నేటి పాటగా రాసిన వైనం ప్రతి ఒక్కరిని కదిలిస్తుందని అన్నారు. విశ్రాంత అధ్యాపకులు, కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ రాయలసీమ వాసి అయిన విశ్వం రాసిన పెన్నేటి పాట కావ్యాన్ని తెలంగాణ రచయితల సంఘం వారు ప్రచురించడం విశేషమని అన్నారు. విశ్రాంత హిందీ అధ్యాపకులు నటులు, రచయిత అయిన బాల యల్లా రెడ్డి మాట్లాడుతూ విశ్వం గారు ప్రజాశక్తి,ఆంధ్రప్రభ ఆంధ్ర పత్రిక, వంటి అనేక పత్రికలకు సంపాదకత్వం వహించారని అన్నారు. కార్యక్రమంలో కళాకారులు ఏవీఎస్ రాజు, బాల ఓబయ్య పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**- ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్**



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** రామసముద్రం కస్తూరిబా గురుకుల విద్యాలయంలోనే విషం తాగిన విద్యార్థిని ఆత్మహత్యయత్నానికి పాల్పడే సంఘటన సోమవారం రాత్రి రామసముద్రం మండలంలో జరిగింది. ఎస్ఎస్ వెంకటసుబ్బయ్య కథనం మేరకు.. మండలంలోని చెంబకూరు పంచాయతీలోని ఓ గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని కి ఏం కష్టం వచ్చిందో ఏమో.. తను చదువుకుంటున్న తరగతి గదిలోని పాల్పడింది. సహచర విద్యార్థులు గమనించి అధ్యాపకులకు సమాచారం అందించడంతో వారు వెంటనే 108 సాయంతో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధిత విద్యార్థి ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసిన సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్: గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్న విషయం తెలుసుకున్న మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి చేరుకుని విద్యార్థి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ఆరా తీశారు. అధ్యాపకులను అక్కడే ఉంచి విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. విద్యార్థిని ఆత్మహత్య యత్నం విషయం తెలుసుకున్న డీఈవో విద్యార్థిని ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉందని కుటుంబీకులు, వైద్యులు తెలిపారు.

# రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ

**- శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ**




**దువ్వూరు - సూర్య వాస్తవం:** కెవికె వనిపెంట సినియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ యం.బాలక్రిష్ణ మృత్తికా శాస్త్రవిభాగ క్షేత్ర ప్రదర్శనల్లో భాగంగా వేరుశనగ రకాలైన కదిరిలేపాక్షి (కె-1812) మరియు నిత్య హరిత (ఏసిజిఎస్ -1157) లను కమలాపురం మండలములోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు మంగళవారం అందజెశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగలో వచ్చే వివిధ చీడ పీడలు మరియు వాటి నివార మార్గాలు, విత్తన శుద్ధి పోషక యాజమాన్య పద్ధతుల నీటి యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలియచేశారు.పాల్గొన్న రైతులు విత్తన సరఫరా సకాలములో చేసినందు కు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలను తెలయజెశారు.

# నిబంధనల మేరకే బాణసంచా విక్రయాలు జరపాలి



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** ప్రభుత్వ నిబంధనల మేరకే బాణా సంచ వ్యాపారాలు నిర్వహించు కోవాలని మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ అదేశించారు. మంగళవారం మదనపల్లె లోని మిషన్ కాంపౌండ్, బిటికాలేజ్ మైదానాలను అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ పరిశీలించారు. బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేసుకోవడానికి ఇక్కడున్న అనుకూలతలను అధ్యయనం చేశారు. ఇదే తరహాలో కదిరి రోడ్డులోని మసీదు కాంప్లెక్స్ మైదానం టపాసుల విక్రయాలకు అనుకూలంగా ఉందని వ్యాపారులు చెప్పడంతో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మైదానాలను పరిశీలించిన వారిలో అగ్నిమాపక అధికారి శివప్ప, సీఐలు రామచంద్ర, చాంద్ బాషా, కళా వెంకటరమణ తదితరులు ఉన్నారు.

# విషం తాగి టైలర్ ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** కుటుంబ సమస్యలతో ఓ టైలర్ సోమవారం రాత్రి విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బి కొత్తకోట పోలీసులు మంగళవారం తెలిపారు. సీఐ రాజారెడ్డి కథనం మేరకు.. కొత్తకోట పిటీఎం రోడ్డు లో ఉంటున్న టైలర్ శివయ్య (53) కుటుంబ సమస్యల కారణంగా జీవితం పై విరక్తి చెందాడు. తను చాలించాలని నిర్ణయించుకుని మద్యంలో విషం కలుపుకుని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి బాధితుని 108 లో మదనపల్లె జిల్లా ప్రభుత్వా సుపత్రికి తరలించి వైద్యం అందించారు. దీంతో టైలర్ ప్రాణ పాయం తప్పి కోలుకుంటున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సమగ్ర సాగు పద్ధతులతో అధిక దిగుబడి



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** సమగ్ర సాగు పద్ధతుల ద్వారా అధిక పంట దిగుబడి సాధ్యమౌతుందని ఏడిఏ శివకుమార్ తెలిపారు. మంగళవారం మదనపల్లె మండలంలోని పోతపోలు గ్రామంలోని రైతుసేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మదనపల్లె వ్యవసాయ ఏడిఏ శివప్రసాద్ మాట్లాడుతూ రైతులు పంట సాగులో చేస్తున్న పొరపాట్లను వివరించారు. ఏఓ నాగప్రసాద్ మాట్లాడుతూ రైతులు విచక్షణ రహితంగా ఎరువులు వాడకుండా, సుస్థిర వ్యవసాయం పై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ రంగంలో అపోసైరిల్లం, (ట్రైకో డెర్మ, సూడోమోనస్) వంటి బయో ఏజెన్ట్ ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. మాహా ఉద్యాన శాఖలోని పథకాల గురించి హార్టికల్చర్ అధికారి ఈశ్వర్ ప్రసాద్ తెలియ జేయడంతో పాటు ఉద్యాన పంటల సాగులో మెలకువలను వివరించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతుల తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టి కి తీసుకొచ్చి పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధి కారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రక్తదానం




**మైదుకూరు - సూర్య వాస్తవం:** కడప నగరంలోని రిమ్స్ హాస్పిటల్ నందు పొద్దుటూరులోని నిరుపేద కుటుంబానికి చెందిన భోగేంద్ర నాథ్ రెడ్డి ఆపరేషన్ కొరకు రక్తదానం చేసి ఓ మనిషి రూపంలో సహాయం అందించిన దాత శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్. సందడి అమర్నాథరెడ్డి ఒక మనిషికి తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మను కల్పిస్తాడు. ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎంతో మంది ప్రాణాలను కాపాడినటువంటి ఈశ్వర్ రెడ్డికి భోగేంద్రనాథరెడ్డి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ, ఓబులేసు, ప్రెసిడెంట్ అమర్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన పనులకు
# వందశాతం గ్రౌండింగ్ కావాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**





**అన్నమయ్య - సూర్య వాస్తవం:** పల్లె పండుగ వారోత్సవాలలో మంజూరైన ప్రతి పనిని యుద్ధ ప్రాతిపదిగిన వందశాతం గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నుండి ఎంపీడీవోలు, ఈఓ పీఆర్డీలు, పిఆర్ ఇంజనీర్లు, ఉపాధి హామీ ఏపీవోలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహించి గ్రామాలకు అవసరమైన రహదారులు, కాలువలు, విద్యుత్, పశువుల షెడ్స్ తదితర మౌలిక వసతులతో పాటు ఉపాధి హామీ ద్వారా ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పనతో గ్రామాలలో స్థిరమైన ఆస్తులు ఏర్పరచాలని సంకల్పించింది. తద్వారా గ్రామాలన్నీ నూతన శోభను సంతరించుకోనున్నాయి. ఈ పల్లె పండుగ వారోత్సవాలలో జిల్లా మంత్రివర్యులు తో పాటు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని ఒక పండుగలాగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. వాటిని సాకారం చేయడానికి ప్రతి పనిని వెంటనే మొదలు పెట్టాలి. ప్రభుత్వం యొక్క సత్సంకల్పాన్ని మనమందరం ఒక బృందంగా పనిచేసి అనుకున్న లక్ష్యాలను సాధించి అన్నమయ్య జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి. ఈ కార్యక్రమాల అమలుకు ఎంపీడీవోలు, ఈఓపిఆర్డి, పిఆర్, ఆర్డబ్ల్యూఎస్ హౌసింగ్ ఇంజనీర్లు, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు అందరి మధ్య సమన్వయం ఉండాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామని కలెక్టర్ పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా... 722 అంతర్గత సిసి రోడ్లకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఆయా మండలాలలో మంజూరు చేసినవి ఎన్ని, భూమి పూజ చేసుకుని పని మొదలైనవి ఎన్ని, ఇంకను ప్రారంభం కానివి ఎన్ని, వాటికి గల కారణాలను ఆయా ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో వెంటనే పనులు మొదలు పెట్టాలని, డిసెంబర్ 31 లోగా అన్ని పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా ఇబ్బంది వల్ల మంజూరైన పనిని రద్దు చేయాల్సి వస్తే, ఆ పని విలువకు తగిన విధంగా మరొకచోట పనిని మొదలు పెట్టాలని సూచించారు. పనులు చేపట్టడానికి అవసరమైన ఇసుకను స్థానిక వాగులు, వంకలు ఎక్కడ లభ్యత ఉంటే అక్కడ నుంచి, ప్రభుత్వ అనుమతించిన రీచల నుంచి తీసుకెళ్లవచ్చునన్నారు. ఇసుకను ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లలో ఉచితంగా తీసుకెళ్లవచ్చునని తెలిపారు. అయితే ఇసుకను అక్రమ రవాణా చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిమెంటు ఇతర వస్తువులను కూడా ప్రభుత్వం నిర్దేశించిన రేటు మేరకు ప్రోక్యూర్ చేసుకోవాలని తెలిపారు. లేబర్ బడ్జెట్ జనరేషన్ లో కేవీ పల్లి మదనపల్లి నిమ్మనపల్లి వాయల్పాడు వెనుకబడి ఉన్నాయని, ఆయా మండలాలలో ప్రగతిలోకి తీసుకురావాలని సూచించారు.

గ్రామాలలో పశువుల షెడ్స్ కొరకు 1200 మంజూరు చేస్తే 600కు మాత్రమే ప్రతిపాదనలు వచ్చాయని, మిగిలిన వాటిని మూడు రోజుల్లోగా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కమ్యూనిటీ సోక్ పిట్స్, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనుల ప్రగతిపై సమీక్షించారు. అమృత్ సరోవర్ పనులు వేగవంతం చేయాలన్నారు. 9600 ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేయడం లక్ష్యం కాగా ఇప్పటివరకు 3900 కు మంజూరు అనుమతులు పొందారని, మిగిలిన వాటికి త్వరితగతిన అనుమతులు పొంది పనులు మొదలు పెట్టాలని సూచించారు. హౌసింగ్ 90 మ్యాన్ డేస్ లో ఏపీవో, జేఈ, టెక్నికల్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసే అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యానవన మొక్కల పెంపకం, రహదారుల పక్కన అవెన్యూ ప్లాంటేషన్ బాగా చేయాలన్నారు. ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ లో భాగంగా చింత, వేప, మర్రి నేరేడు, జామ, టేకు చెట్లను విరివిగా పెంచాలన్నారు. దేవాలయ భూములలో బ్లాక్ ప్లాంటేషన్ పనులను చేపట్టాలని డ్వామా అధికారులకు సూచించారు. ప్రతి పంచాయతీలో ఒక పల్లెవనం పెంచడానికి అవసరమైన స్థలాన్ని ఎంపిక చేసి అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు బాగా పడుతున్నందున పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించారు. నీరు నిలిచిన ప్రాంతాలలో త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరచి తప్పనిసరిగా నిర్దేశిత మోతాదులో క్లోరినేషన్ చేయాలని సూచించారు. త్రాగునీరు కలుషితం అయితే డయేరియాతోపాటు అంటువ్యాధులు ప్రబలుతాయి. నీటి ట్యాంకులు తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని సూచించారు. అలాగే వర్షాలు బాగా పడిన ప్రాంతాలలో తరచు వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. డయేరియా ప్రబలకుండా నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల అమలుపై ఎంపీడీవోలు ప్రధానంగా దృష్టి పెట్టి అందరి సమన్వయంతో నిర్దేశిత కాలంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో పిఆర్ ఎస్ఈ దయాకర్ రెడ్డి, డ్వామా పిడి వెంకటరత్నం, డిపిఓ బాలకృష్ణారెడ్డి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి లక్ష్మీపతి, ఎంపీడీవోలు, పి ఆర్, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ ఇంజనీర్లు, ఈవోపీఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది తనిఖీ




**సిద్దవటం - సూర్యవాస్తవం:** సిద్దవటం మండలంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం బొగ్గిడివారి పల్లి రైతు సేవ కేంద్రం పరిధిలోని నేకనాపురం గ్రామానికి జిల్లా వ్యవసాయ అధికారి ఏ. నాగేశ్వరరావు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట రైతులు ప్రభాకర్, మరియు తిప్పారెడ్డి, సుబ్బారెడ్డి పొలాలను సందర్శించారు. పొలంలో తెల్ల తెగులు మరియు పంపడ తెగులును గమనించడం జరిగింది. తెల్ల తెగులు నివారణకు క్లోరోపైరీఫాస్ అనే మందును ఒక లీటర్ నీటికి 2 ఎంఎల్ చొప్పున మరియు పాము కూడా తెగులు నివారణకు వాలిడామైసిన్ అనే మందును ఒక లీటరు నీటికి 2 ఎంఎల్ చొప్పున పిచికారి చేయవలెను అని రైతులకు చెప్పడమైనది. అంతేకాకుండా ప్రతి ఒక్క రైతు పొలాలను ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంటను పండించవలెను అని రైతులకు తెలియజేశారు. పంట వేసిన ప్రతి రైతు పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపి పంట నమోదు యొక్క ఉపయోగాలను రైతులకు తెలియజేశారు. మరియు ప్రధానమంత్రి సన్మాన్ నిధి (పీఎం కిసాన్) ప్రతి ఒక్క రైతు నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ట్రై కో డెర్మ, సూడో మోనాస్ వాడకం, ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులతో చర్చించి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. పసుపు లో పోషకాలు లోపం, బొబ్బడల తెగులు గమనించి తగు చర్యలు సూచించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే రమేష్ రెడ్డి, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారిని శైలజా, రైతు సేవా కేంద్రం సహాయకులు బి. సందీప్ సింహ యాదవ, సర్పంచ్ ఏ. ఈశ్వర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యలు



**సిద్దవటం - సూర్యవాస్తవం:** మండలంలోని ఉప్పరపల్లి రైతు సేవా కేంద్రం పరిదిలోని శాఖరాజుపల్లె గ్రామంలో మంగళవారం రీసర్వేలో తలెత్తిన భూ సమస్యలపై గ్రామ సభను నిర్వహించామని తహసీల్దార్ మురాషావలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 రెవెన్యూ గ్రామాల్లో నాలుగు గ్రామాలైన ఎస్. రాజంపేట, మందపల్లి, శాఖరాజుపల్లి, జంగాలపల్లె రెవెన్యూ గ్రామాల్లో గత ప్రభుత్వంలో రీ సర్వే జరిగిందన్నారు. ఈ నాలుగు గ్రామాల్లో జరిగిన రీ సర్వేలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహించాలని ఆదేశించడం జరిగిందన్నారు. గ్రామ సభలో ముఖ్యమంగా రైతుల నుంచి నాలుగు అంశాలపై అర్జీలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి అర్జీకి రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి అర్జీని కంప్యూటర్లో నిక్షిప్తం చేసి ఉన్నతాధికారు ఆదేశాల ప్రకారం ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామన్నారు. గ్రామ సర్వేయర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ పట్టాదారుని పేరు, జాయింట్ ఎల్.పి.ఎం, ఏరియా విస్తీర్ణం, భాగ పరిష్కారాల లాంటి సమస్యలను పరిష్కార మార్గం చూపిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వో శివశంకర్. గ్రామ పంచాయతీ కార్యదర్శి సంధ్య, రైతులు పాల్గొన్నారు.

## చెరువు నీటిలో పడి యువకుడు మృతి





**దువ్వూరు - సూర్య వాస్తవం:** మండల పరిధిలోని నీలాపురం గ్రామానికి చెందిన వనిపెంట నరసింహులు( 36) తండ్రి కొండయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువు నీటిలో పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.అదే గ్రామానికి చెందిన శ్రీ రాములు తో కలసి మోటార్ సైకిల్ లో సోమవారం ఉదయం పని నిమిత్తం చాగలమర్రి మండలం డి.వనిపెంట గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్ళే క్రమంలో ఇరువురు మద్యం సేవించి , ఇంటికి వెలుతున్నాను కదా చెరువులోకి వెళ్లి స్నానం చేసి వస్తాను, అని నీలాపురం జిల్లా పరిషత్ పాఠశాల దగ్గర మోటార్ సైకిల్ అపమని,నీవు వెళ్ళు నేను తరువాత స్నానం చేసి వస్తాను అని చెప్పగా శ్రీరాములు మోటార్ సైకిల్ తో అక్కడనుండి వెళ్ళిపోయాడన్నారు. తరువాత స్నానానికై చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు మద్యం మత్తులో చెరువు నందు పడి ఊపిరి ఆడక చనిపోగా, గజ ఈతగాళ్ళ, పోలీస్ ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో చనిపోయినట్లు అతని శవం గుర్తించారు. అతని భార్య నాగ రమణమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పోస్ట్ మార్టం నిమిత్తం ప్రొద్దటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపడం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ వినోద్ కుమార్ తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** ఆర్టీసీ బస్సు బైకును ఢీకొనడంతో ఇద్దరు రైతులు తీవ్రంగా గాయపడినట్లు మంగళవారం మధ్యాహ్నం ముదిపేడు ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ కథనం మేరకు.. మండలంలోని పూజారివాండ్లపల్లికి చెందిన రైతులు ఆవుల వెంకటరమణ70, అదే ఊరికి చెందిన దశరథ 65, సొంత పనిపైన బైక్ లో అంగళ్లుకు వచ్చారు. బస్టాండ్ కూడలి వద్దకు రాగానే బైకును బీ కొత్తకోట నుంచి మదనపల్లికి వస్తున్న ఆర్టిసి బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు రైతులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ బాధితులను తంబళ్లపల్లి108 సిబ్బంది మోహన్, సాజిద్ లు వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా, ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు బాధితులకు ప్రథమ చికిత్స అందించారు. అయితే వారిలో ఆవుల వెంకటరమణ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో డాక్టర్ల సలహా మేరకు కుటుంబ సభ్యులు తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## ఆటో ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** ఆటో డికుని మహిళ గాయపడినట్లు మదనపల్లె వన్ టౌన్ సీఐ చాంద్ బాషా తెలిపారు. నీరుగట్టుపల్లె వినాయకవీధిలో ఉండే సుజాత (38) స్థానిక వారపుసంతకు మంగళవారం వచ్చింది. సంతలో కూర గాయలు కొనుగోలుచేసి, ఇంటికి వెళ్లేందుకు స్థానిక మల్లికార్జున సర్కిల్ వద్ద ఆటో కోసం నిలబడింది. వేగంగా వచ్చిన ఆటో రోడ్డు పక్కన నిలబడి ఉన్న మహిళను ఢీ కొట్టి వెళ్ళి పోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మహిళను వెంటనే ఆస్పత్రికి తరలించారు.

## బీసీ హాస్టల్ తనిఖీ



**దువ్వూరు - సూర్య వాస్తవం:** పుల్లారెడ్డి పేట గ్రామంలో ఉన్న బిసి హాస్టల్ ను తనిఖీ చేసిన ప్రాథమిక వైద్యాధికారుణి డాక్టర్ పి.వికసిత. మంగళవారం మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట గ్రామంలో ఉన్న బీసీ హాస్టల్ ను తనిఖీ చేసి హాస్టల్లో ఉన్న వంటగది, స్థానపు గదులు పరిశీలించి విద్యార్థులకు సలహాలు,సూచనలు తెలియజేసారు. డాక్టర్ వికసిత, ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు భోజనానికి ముందు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియ పరిచడమైనది. అలాగే పరిసరాల పరిశుభ్రత గురించి, వ్యక్తి గత పరిశుభ్రత గురించి సీజనల్ వ్యాధులు గురించి దోమలు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్త లు గురించి తెలియ పరిచినారు. పిల్లలను పరిశీలించి చిన్నచిన్న వ్యాదులకు చికిత్స చేయడమైనది. సూపర్వైజర్ మేరీ సిహెచ్వోలు శ్రావణి, ఏఎన్ఎం లు మల్లేశ్వరి, వనజ, ఆశా వర్కర్స్ తదితరులుపాల్గొన్నారు.

## హజ్రత్ రంగీన్ షావలి సాహెబ్ దర్గా నూతన కమిటీ ఏర్పాటు

### అధ్యక్షుడు ఎస్.ఏ.కె. హుస్సేని, కార్యదర్శి కే.రహీముద్దీన్



రాయచోటి-సూర్య వాస్తవం: రాయచోటి పట్టణం గాంధీ బజార్ లో వెలసిన హజ్రత్ రంగీన్ షా వలి దర్గా నూతన కమిటీ ని మంగళవారం ఆ ప్రాంత వాసులు ఏర్పాటు చేసుకున్నారు. దర్గా కమిటీ అధ్యక్షుడిగా ఎస్.ఏ.కె. హుసేని, కార్యదర్శిగా కె. రహీముద్దీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్.సాధక్ అలీ, ఎస్. హిమాయతుల్లా ఇద్దరిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా షేక్ ఎండి అక్బర్, సంయుక్త కార్యదర్శులు గా పాలెం కిషోర్, యం. ఇలియాస్ బేగ్ లతోపాటు అబ్దుల్ రహీం, అలీముద్దీన్, నజీరుల్లా, సయ్యద్ అమీర్ అలీ, ఎండి అఫాన్, తమీం, అక్రమ్ముల్ల, మన్సూర్ లను ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అతి పురాతన దర్గా హజ్రత్ రంగీన్ షావలి సాహెబ్ అన్నారు. ఇకమీదట దర్గా ఆలనా పాలన తో పాటు దర్గా అభివృద్ధి కోసం పాటుపడతాము. ప్రతి శుక్రవారం దర్గాకు వచ్చే భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కలిపిస్తామన్నారు. రాయచోటి పట్టణ పురప్రజలు దర్గా అభివృద్ధి కోసం కమిటీకి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )